بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ  نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ  وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్

**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
4
సంచిక
16
వార్షిక చందా
500/-రూ॥

www.akhbarbadrqadian.in

18 ఏప్రిల్ 2019, 12 షహ్‌బాన్ 1440, హి.ఖ, 18 షహాదత్ 1398, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ مَثَلَ عِیۡسٰی عِنۡدَ اللّٰہِ
کَمَثَلِ اٰدَمَ ؕ خَلَقَہٗ مِنۡ تُرَابٍ
ثُمَّ قَالَ لَہٗ کُنۡ فَیَکُوۡنُ○

"ఏసు ఉదాహరణ అల్లాహ్ దృష్టిలో ఆదమ్ ఉదాహరణ వంటిదే. అతనిని అతడు ( అల్లాహ్) మట్టితో పుట్టించి అతనితో ఇట్లనెను. "నీవు జీవుడవు అగుము" అతడు జీవుడయ్యెను."

**(ఆలే ఇమ్రాన్: 60)**

**నిష్టాపరుని ఘనతను తెల్పుచూ వ యుఖీమూనస్సలాత అని పేర్కొనడం జరిగింది. ఇక్కడ యుఖీమూన అనగా నిలబెట్టడం, స్థిరపర్చడం అనే అర్థం వచ్చును. కావున ఈ పదము కూడ నిష్టాపరుని ప్రత్యేకతను సూచిస్తూ ఆడంభరమును కోరుకుంటుంది. అనగా వారు నమాజ్‌ను ప్రారంభించగానే వారిలో కలిగే రకరకాల ఆలోచనలను వారు ఎదుర్కొవలసి ఉంటుంది. ఈ క్రమంలో వారి నమాజ్ పడిపోతుంది. కావున దానిని వారు మరల స్థిరపర్చవలసి ఉంటుంది.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### ప్రగతి పథానికి రెండు మార్గాలు:-

నమాజ్‌ను స్థిరపర్చుట:-

ఆ తరువాత నిష్టాపరుని ఘనతను తెల్పుచూ వ యుఖీమూనస్సలాత (బఖరహ్:4) అనగా వారు నమాజ్‌ను స్థిరపర్చుదురు అని పేర్కొనడం జరిగింది. ఇక్కడ స్థిరపర్చడం అనే పదాన్ని ఉచ్చరించడం జరిగింది. ఈ పదము కూడ నిష్టాపరుని ప్రత్యేకతను సూచిస్తూ ఆడంభరమును కోరుకుంటుంది. అనగా వారు నమాజ్‌ను ప్రారంభించగానే కలిగే రకరకాల ఆలోచనలను ఎదుర్కొవలసి ఉంటుంది. ఈ క్రమంలో అతని నమాజ్ పడిపోతుంది. కావున దానిని మరల వారు స్థిరపర్చవలసి ఉంటుంది. వారు అల్లాహ్ అక్బర్ అని ప్రారంభించగానే అసంఖ్యాకమైన ఆలోచనలు వారి హృదయంలో చేరి వారికి భంగాన్ని కల్గిస్తూ వారిని నమాజ్ నుండి మరెక్కడికో తీసుకవెళ్ళుతాయి. ఇలా వారొక సమస్యను ఎదుర్కొవలసి యుంటుంది. అయినా కూడ వారు కొంత మేర ఆసక్తి, అభిష్టంతో పోరాడుతూనే ఉంటారు. కాని పడిపోయిన నమాజ్‌ను ఎంత కష్టమైనను స్థిరపర్చాలనే ఆవేధనలో ఉంటారు. పదే పదే ఇయ్యాకనఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్ అని ఉచ్చరిస్తూ నమాజ్‌ను స్థిరపర్చుటకై దుఆలు చేయుదురు. అంతేగాకా తమ నమాజ్ స్థిరముగా నిలుచుటకై సిరాతల్ ముస్తఖీమ్ అని మర్గాదర్శకమును కూడ యాచించుదురు. ఆ ఆలోచనలకు భిన్నముగా నిష్టాపరుడు ఒక బాలుడి వలే దేవుని సన్నిదిలో మొకరిల్లుచూ, నేను అఖ్లద ఇలల్ అర్జి (ఆరాఫ్:177) స్థితికి పడిపోవుచున్నానని విలపించును. నిష్టాపరుడు నమాజ్‌లో మనస్సుతో చేయు యుద్దం ఇది. దీనిపైనే పుణ్యము ఆధారపడి యుండును.

నమాజ్‌లో కలిగే ఆలోచనలను కొందరు వెను వెంటనే దూరం చేసూకొనుటకు ప్రయత్నించెదరు. వాస్తవానికి యుఖీమూనస్సలాత భావం వీరి ఆలోచనలకు భిన్నముగా యుండును. దేవునికి ఈ విషయం తెలియదా?. హజ్రత్ షేక్ అబ్దుల్ ఖాదిర్ జీలాని (రహ్మతుల్లాహ్ అలైహి) ఇలా తెల్పిరి. కృషి చేయునంత వరకే పుణ్యము లభించును. కృషి అంతమైన వెంటనే పుణ్యఫలము కూడ అంతమవును. కావున ఈ కోణంతో చూసినచో నిష్టాపరుడు ఒకనిర్ధిష్ట కృషితో ఆలోచనలను ఎదుర్కొనంత వరకు నమాజ్, ఉపవాసములు సత్కారములు అనబడును. కాని వీటిలో వారికి ఒక ఉన్నత స్థాయి లభించి, నిష్టాపరత ఆడంభరము నుండి నమాజ్, ఉపవాస దీక్షకులు బయపడి సామార్థ్యపు స్థితికి చేరున్నప్పుడు నమాజ్ మరియు ఉపవాసములు సత్కారములు అనబడవు. ఈ సందర్భములో మరల వారు ఇలా ప్రశ్నించిరి. ఎందుకనగా ఆడంభరతో ప్రయత్నించినంత వరకే పుణ్యము లభిస్తుంది. కావున ఈ స్థితిలో నమాజ్‌లు మినహాయింపబడునా?. ఇందుకు సమాధానమునిస్తూ మరల వారిట్లు తెల్పిరి. ఈ స్థితిలో నమాజ్‌లు మరియు ఉపవాసములు సత్కారములు కాకుండా ఒక బహుమానముగా పరివర్తనం చెందుతాయి. అప్పుడు ఈ నమాజ్ అతని ఆధ్యాత్మిక భోజనంగా మరియు కన్నులకు చల్లదనముగా మారుతుంది. ఒక రకముగా దీనిని ప్రత్యక్ష స్వర్గమందురు.

ప్రయత్నించేవారు మరియు పోరాడేవారితో ఇలాంటి వారిని పోల్చి చూచినచో వీరు మోక్షపరులు అనబడుదురు. దీని అర్థమేమనగా, మానవ కృషి ముగిసిపోయినచో అతనిని సమస్యలు కూడ అంతమవును. ఉదా॥ ఒక హిజ్రా నేను ఏ మహిళను కన్నెత్తి చూడనని చెప్పుకున్నచో అతని అట్టి చర్య అతనికి ఎలాంటి అనుగ్రహమును, పుణ్యమును చేకూర్చును. అతనిలో చెడుచూపు అనేది ఉండదు. కాని ఒక పురుషుడు ప్రేరేపితుడైనను అలా చూడకుండ ఉన్నచో అతడు పుణ్యమునకు అర్హుడగును. ఈ విధముగానే మానవుడు కొన్ని వేల స్థానాలను అధిరోహించవలసి ఉంటుంది. కొన్ని కొన్ని సందర్భాలలో వారి మేథస్సు వారిపై ఆధిపత్యంను చూపుతుంది. అలాంటప్పుడు అతడు మనోవాంచలను ఓడించినచో అతడు స్వర్గములో ఉన్నట్లే. కాని అతనికి మొదట్లో లభించిన పుణ్యము లభించదు. ఎందుకనగా అతడు పదోన్నతి పొందెను. కావున అతడు స్వర్గపు మాధుర్యమును ఆస్వాదించును. కాని మొదట లభించిన మాధుర్యము అతనికి లభించదు. ఎందుకనగా మానవుడు ఒక పనిని ఆడంభరతతో క్రమేణా చేయునప్పుడు అది ఒక స్వాభావికముగా మారిపోవును. కావున ఒక వ్యక్తి స్వాభావిక స్థితిలో పొందు మాధుర్యము అతనిని అతని స్వాభావిక స్థితి నుండి మరల్చలేదు. అతడు అక్కడి నుండి ఎన్నడు స్థానచలనం చేయడు. అతనికి నిష్టా, నిష్టాపరతల చివరి స్థాయిల అవగాహలు పూర్తిగా తెలియకుండును. కాని అతడు ఒక వాగ్దానమును చేయును.

దైవ సంపదను ఖర్చుచేయట:-

నిష్టాపరుని ఘనతలో వ మిమ్మా రజక్‌నాహుం యున్‌ఫికూన్ (బఖరహ్:4) అని పేర్కొనడం జరిగింది. ఇక్కడ నిష్టాపరుని కొరకు మిమ్మా అనే పదంను ఉపయోగించడం జరిగింది. ఎందుకనగా అప్పటి వరకు అతడు ఒక అంధ స్థితిలో యుండును. అందుకోసమే దేవుడు అతనికి అనుగ్రహించిన వాటిలో కేవలం కొంత భాగాన్ని దేవుని మార్గములో ఖర్చు చేయును. ఒకవేళ అతనికి దివ్యదృష్టి ఉన్నచో తనదంటు ఏమియు లేదని, సర్వము దేవునిదే అని గ్రహించును. ఇది ఒక పరదా. ఈ పరదా నిష్టాపరత మొదటి స్థాయిలో యుండును. ఆ నిష్టాపరత మొదటి స్థితి ఒక నిష్టాపరుడిని దేవుడు అనుగ్రహించిన దానిలో నుండే కొంతభాగమునే ఇచ్చునట్లు చేసింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తుది శ్వాస విడుచు సమయంలో హజ్రత్ ఆయిషా (రజి)ను మన ఇంట్లో ఏమైన మిగిలియున్నదా? అని ప్రశ్నించగా, ఒక దీనారు ఉన్నట్లు తెలిసింది. అప్పుడు హుజూర్ (స) ఒక వస్తువు కూడ తన వద్ద ఉండటం ఆదర్శజీవితంనకు విరుద్ధమని తెల్పిరి.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 17-19)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించనున్న మొదటి అనుచరుని పేరు హజ్రత్ సాయిబ్ బిన్ ఉస్మాన్ రజియల్లాహు తఆలా అన్హు. వీరు బనూ జుమీఅ తెగకు చెందినవారు. వీరు హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ రజియల్లాహు తఆలా అన్హు కుమారులు. వీరి తల్లి పేరు హజ్రత్ ఖౌలా బిన్తె హకీం. ఇస్లాం ఆరంభములోనే వీరు (రజి) ఇస్లాం స్వీకరించిరి. హజ్రత్ సాయిబ్ బిన్ ఉస్మాన్ తన తండ్రి, తన చిన్నాన హజ్రత్ ఖుదామాతో కలిసి ఎబిసీనియా వైపు చేసిన రెండవ ప్రస్థానములో పాల్గొనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ప్రస్థానం చేసిన తరువాత హజ్రత్ సాయిబ్ బిన్ ఉస్మాన్(రజి) మరియు హజ్రత్ హారిస బిన్ సురాఖ అన్సారి (రజి)ల మధ్య సోదరత్వంను నెలకొల్పిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ జబ్ర బిన్ అమ్రూ జుహైని. హజ్రత్ జబ్రా (రజి) తండ్రి గారి పేరు అమ్రూ బిన్ అద్ది. మరి కొందరు వీరి తండ్రిగారి పేరును బిషర్ అని కూడ పేర్కొన్నారు. వీరు (రజి) బనూ తరీఫ్ తెగవారికి వీరు మిత్రపక్షముగా యుండిరి. కొందరి అభిప్రాయము మేరకు వీరు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ వర్గమైన బనూ సాయిదహ్‌కు మిత్ర పక్షముగా యుండిరి.

మొత్తానికి వారిలో ఒక గట్టి ఆంకాక్ష యుండెను. అల్లాహ్ తాలా వారి కోరికను స్వీకరించెను. ఫలితముగా విజయమును ప్రసాదించెను. అల్లాహ్ తఆలా అనుక్షణం ఈ అనుచరుల స్థాయి అంతస్థులను పెంచును గాక!

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 15 మార్చి 2019 ( 15 అమాన్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ . اَلرَّحْمٰنِ الرَّحِيمِ . مٰلِكِ يَوْمِ الدِّينِ .

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ .

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ .

నేడు నేను ప్రస్తావించనున్న మొదటి అనుచరుని పేరు హజ్రత్ సాయిబ్ బిన్ ఉస్మాన్ రజియల్లాహు తఆలా అన్హు. వీరు బనూ జుమీఅ తెగకు చెందినవారు. వీరు హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ రజియల్లాహు తఆలా అన్హు కుమారులు. వీరి తల్లి పేరు హజ్రత్ ఖౌలా బిన్తె హకీం. ఇస్లాం ఆరంభములోనే వీరు (రజి) ఇస్లాం స్వీకరించిరి. హజ్రత్ సాయిబ్ బిన్ ఉస్మాన్ తన తండ్రి, తన చిన్నాన హజ్రత్ ఖుదామాతో కలిసి ఎబిసీనియా వైపు చేసిన రెండవ ప్రస్థానములో పాల్గొనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ప్రస్థానం చేసిన తరువాత హజ్రత్ సాయిబ్ బిన్ ఉస్మాన్(రజి) మరియు హజ్రత్ హారిస బిన్ సురాఖ అన్సారి (రజి)ల మధ్య సోదరత్వంను నెలకొల్పిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అనుచరులను విల్లుకారులైన అనుచరులలో లెక్కించేవారు. హజ్రత్ సాయిబ్ బిన్ ఉస్మాన్ బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 396-397 ప్రచురణ దారుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 306-307, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (అల్ అసాబ సంపుటి 3, పుట 20, సాయిబ్ ఉస్మాన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)

బువాత్ యుద్ధము సందర్భమున వీరిని ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు అమీర్ (అధ్యక్షునిగా) నియమించిరి. బువాత్ యుద్ధము హిజ్రి 2వ సం॥లో సంభవించెను. దీనిని గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) ఇలా లిఖించిరి. రబీవుల్ అవ్వల్ చివరి రోజులలో లేదా రబీబుస్సాని ప్రారంభపు రోజులలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఖురైష్‌లకు చెందిన ఏదో ఒక సమాచారం అందినది. అందువలన హుజూర్ (స) ముహాజిర్ అనుచరులలో నుండి కొందరిని తమ వెంట తీసుకొని స్వయముగా మదీనా నుండి బయటికి వెళ్ళిరి. ఆ సమయంలో హజ్రత్ సాయిబ్ బిన్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ (రజి)ను మదీనాకు అధ్యక్షునిగా నియమించిరి. కాని తరువాత సమయంలో ఖురైష్‌లు సమాచారం తెలియరాలేదు. అందువలన హుజూర్ (స) బువాత్ వరకు వెళ్ళి తిరిగి మదీనాకు వచ్చిరి. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 329, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి))

బువాత్ మదీనా నుండి సుమారు 48 మైళ్ల దూరంలో యున్నది. ఇది జహీనా వర్గపు పర్వతము పేరు. (సబీలుల్ హుదా సంపుటి 4, పుట 15 బాబ్ ఘజ్వాయే బువాత్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)

హజ్రత్ సాయిబ్ బిన్ ఉస్మాన్ యమామ యుద్ధములో పాల్గొనిరి. యమామ యుద్ధములో హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్హు ఖిలాఫత్ హయాంలో 12హిజ్రిలో సంభవించెను. ఇందులో వారికి ఒక బాణము తగిలింది. తర్వాత వారు ఈ గాయముతోనే మృతి చెందిరి. వీరి వయసు 30 సం॥లకు పైబడి యుండెను. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 307, అస్సాయిబ్ బిన్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ జబ్ర బిన్ అమ్రూ జుహైని. హజ్రత్ జబ్రా (రజి) తండ్రి గారి పేరు అమ్రూ బిన్ అద్ది. మరి కొందరు వీరి తండ్రిగారి పేరును బిషర్ అని కూడ పేర్కొన్నారు. వీరు (రజి) బనూ తరీఫ్ తెగవారికి వీరు మిత్రపక్షముగా యుండిరి. కొందరి అభిప్రాయము మేరకు వీరు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ వర్గమైన బనూ సాయిదహ్‌కు మిత్ర పక్షముగా యుండిరి. హలీఫ్ (మిత్రపక్షము) అనగా ఇరు తెగలలో ప్రతి ఒక్కరు ఒక ఒప్పందం చేసుకొనేవారు. ఆ ఒప్పందమేమనగా ఎప్పుడు అవసరము వచ్చినను ఒక తెగవారు మరో తెగకు సహాయ సహకారాలు అందించినచో రెండవ తెగవారు కూడ మొదటి వారికి సహాయ సహకారములు అందించును. అల్లామా ఇబ్నే అసీర్ ఉసదుల్ ఘాబా లో ఈ విధముగా పేర్కొన్నారు. ఇందులో ఎలాంటి భిన్నాభిప్రాయాలు లేవు. ఎందుకనగా బనూ తరీఫ్ బనూ సఅద తెగలోని ఒక భాగము. హజ్రత్ జబ్ర బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వీరు అమరులైరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 60-61, జబ్ర బిన్ అమ్రుల్ జహీని (రజి) దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ సాద్ బిన్ సుహైల్. హజ్రత్ సాద్ అన్సార్ వర్గీయులకు చెందినవారు. మరి కొందరు వీరి పేరును సయీద్ బిన్ సుహైల్ అని పేర్కొన్నారు. హజ్రత్ సఅద్ (రజి) బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. వీరి (రజి) హుజైలా అనే ఒక కుమార్తే కూడ గలదు. (ఉసదుల్ ఘాబా ఫి ముఆరుఫతి స్సహాబ సంపుటి 2, పుట 739, సఅద్ బిన్ సుహైల్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) ( అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 395, సయీద్ బిన్ సుహైల్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ప్రస్తావించబడుచున్న అనుచరుని పేరు సాద్ బిన్ ఉబైద్ (రజి). వీరు కూడ బద్రి అనుచరులలో ఒకరు. వీరిని గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. హజ్రత్ సాద్ బిన్ ఉబైద్ బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధాలన్నిటిలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. కొన్ని కథనాలలో వీరి పేరు సయీద్ అని కూడ పేర్కొనడం జరిగింది. వీరు "ఖారి" అను బిరుదుతో ఖ్యాతి గడించిరి. వీరి మారు పేరు అబూజైద్.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో పవిత్ర ఖుర్‌ఆన్ సమకూర్చిన నాలుగురు అన్సార్ అనుచరులలో హ॥్రజత్ సాద్ బిన్ ఉబైద్ కూడ పరిగణించ బడుతారు. వీరి (రజి) కుమారుడు ఉమైర్ బిన్ సాద్ హ॥్రజత్ ఉమర్(రజి) ఖిలాఫత్ కాలములో సీరియాలోని ఒక భాగమునకు పరిపాలకునిగా నియమించబడిరి. మరొక కథనము మేరకు హ॥్రజత్ సాద్ బిన్ ఉబైద్ ఆ౦హ॥్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో మస్జిద్ ఖబాలో ఇమామత్ చేసేవారు. హ॥్రజత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తఆలా అన్‌హు, హ॥్రజత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్‌హు కాలములో కూడ వీరు ఇమామత్ విధులు నిర్వహించే వారు. హి॥్రజి 16వ సంవత్సరములో ఖాద్‌సియా యుద్ధములో హ॥్రజత్ సాద్ బిన్ ఉబైద్ రజియల్లాహు అన్‌హు అమరులైరి. అమరులైనప్పుడు వీరి వయసు 64 సం॥లుండెను.

అబ్దుర్రహ్మాన్ బిన్ అబూలైలా ఇట్లు ఉల్లేఖించిరి. హి॥్రజి 13వ సం॥లో జరిగిన జసర్ యుద్ధములో ముస్లిములకు చాలా నష్టము వాటిల్లింది. ఇందులో హ॥్రజత్ సాద్ బిన్ ఉబైద్ ఓటమికి గురై తిరిగి వచ్చిరి. అనగా వెనక్కి జరిగిరి. అప్పుడు సీరియాలో జరుగుచున్న జిహాద్‌లో పాల్గొనుటకు ఆసక్తి గలదా? అని హ॥్రజత్ సాద్ బిన్ ఉబైద్‌ను హ॥్రజత్ ఉమర్ ప్రశ్నించిరి. అక్కడ ముస్లిములతో భీకర యుద్ధము జరుగుచుండెను. ముస్లిములకు చాలా నష్టము వాటిల్లినది. కావున ఒకవేళ నీకు ఇష్టమున్నచో అక్కడికి వెళ్ళుము, ఒకవైపు శత్రువులు సృష్టించుచున్న రక్తపాతంతో ముసల్మానులకు నష్టము వాటిల్లుచుండగా, మరోవైపు శత్రువులకు ధైర్యం కూడ కలుగు చుండెను. అందువలన జసర్ యుద్ధములో సంభవించిన ఓటమి మచ్చ తొలగించుకోదలచినచో యుద్ధము జరుగుచున్న సీరియాకు వెళ్లగలరని హ॥్రజత్ ఉమర్ (రజి) వారికి సలహానిచ్చిరి. ఎందుకనగా జసర్ యుద్దము నుండి వెనుదిరిగి వచ్చినందుకు ముసల్మానులకు చాలా నష్టము వాటిల్లినది. అందుకే ఆ ఓటమి మచ్చను తొలిగించుదలచినచో సిరియాలో కూడ యుద్ధము జరుగుచున్నది. కావున అక్కడికి వెళ్ళి యుద్ధములో పాల్గొనమని సూచించిరి. అందుకు హ॥్రజత్ సాద్ "నేను ఓటమికి గురై తిరిగి వచ్చిన, లేదా పారిపోయి వచ్చిన మైదానము తప్ప నేను మరెక్కడికి వెళ్లనని, నాతో ఘోరంగా వ్యవహరించిన శత్రువులతో పోరాటానికి మాత్రమే నేను వెళ్లుతాను" అని విన్నవించుకొనిరి. అనగా యుద్ధములో శత్రువులు విజయం సాధించిరి. ఈ క్రమములోనే హ॥్రజత్ సాద్ బిన్ ఉబైద్ ఖాద్‌సియ్యా వచ్చి, అక్కడ పోరాడుచు అమరులైరి. అబ్దుర్రహ్మాన్ బిన్ ఉబైద్ అబూ లైలా ఇట్లు ఉల్లేఖించిరి. హ॥్రజత్ సాద్ బిన్ ఉబైద్ ప్రజల సమక్షమున ఇట్లు ఉపన్యసించిరి. రేపు మనము శత్రువులతో పోరాడుతాము. రేపు మనము అమరులమైతాము. కావున మీరు మా శరీరము నుండి రక్తమును తూడ్చకూడదు. మా శరీరములపై నున్న దుస్తులనే మాకు కఫన్‌గా భావించగలరు. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 349, సఅద్ బిన్ ఉబైద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతి స్సహాబ సంపుటి 2, పుట 445, సఅద్ బిన్ ఉబైద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)(అల్ అసాబ ఫిత్తమీజుస్సహాబ సంపుటి 3, పుట 57, సఅద్ బిన్ ఉబైద్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).

జసర్ యుద్ధమును గూర్చి కొంత వరకు వివరణాత్మకముగా నేను గత జుమా ప్రసంగంలోనే ప్రస్తావించాను. నేటి ఈ కథనమును ఆధారము చేసుకొని మరి కొద్దిగా వివరించెదను. నేను ముందుగా తెల్పినట్లు జసర్ యుద్దము హి॥్రజి 13వ సం॥లో జరిగినది. ఫరాత్ నది అంచున ముసల్మానులకు మరియు ఈరానీయులకు యుద్ధం జరిగింది. ముసల్మానుల సైన్యానికి సైన్యాధిపతిగా హ॥్రజత్ అబూ ఉబైదహ్ సఖ్ఫీ వ్యవహరించిరి. ఈరానీయుల సైన్యానికి సైన్యాధిపతిగా బహ్‌మన్ సద్‌వై వ్యవహరించెను. ముసల్మానుల వద్ద 10వేల సైన్యం ఉండగా, ఈరానీయుల వద్ద 30వేల సైన్యం ఉండెను. అందులో 300 ఏనుగులు ఉండెను. ఫరాత్ నది మధ్యలో ఉ ండడం వలన ఇరుపక్షాల వారు కొంత కాలం వరకు యుద్ధం చేయకుండా ఉన్నారు. చివరికి ఇరుపక్షాల వారు ఒక ఒప్పందమునకు వచ్చి ఆ నదిపై జిసర్ నామము గల ఒక వంతెనను నిర్మించిరి. ఈ వంతెన వలనే ఈ యుద్ధానికి జిసర్ అని పేరు వచ్చింది. వంతెన సిద్ధముకాగానే నదిని దాటి మీరు వచ్చెదరా? లేకా మేము రావాడానికి అనుమతినిస్తారా? అని బహ్‌మన్ జాద్‌వయ హ॥్రజత్ అబూ ఉబైద్ (రజి)ను అడిగెను. అందుకు ముసల్మాను సైన్యం నదిని దాటి శత్రువులతో యుద్దము చేయునని హ॥్రజత్ అబూ ఉబైద్ (రజి) అభిప్రాయమును వ్యక్తపర్చెను. కాని సైన్యంలో ఉన్నటువంటి మరో సైన్యాధిపతి అయినా హ॥్రజత్ సలీత్ (రజి) వారి అభిప్రాయమును వ్యతిరేకించిరి. అయినా కూడ హ॥్రజత్ అబూ ఉబైద్ (రజి) ఫరాత్ నదిని దాటి ఈరానీయులతో యుద్ధానికి తలపడెను. కొంత సమయం వరకు నామ మాత్రముగా యుద్ధం కొనసాగింది. కొద్ది సమయం తరువాత బహ్‌మన్ జాద్‌వయ తన సైన్యం చెల్లాచెదురు కావడంను చూసి, తన సైన్యం పారిపోవడంను చూసి ఏనుగులను ముందుకు తీసుకరమ్మని ఆదేశించెను. ఏనుగులు ముందుకు రావడం వలన ముసల్మానుల సైన్యం క్రమం తప్పినది. ఇస్లామీయ సైన్యం ప్రక్కకు త్రప్పుకోసాగింది. ఈ దృశ్యంను చూసిన హ॥్రజత్ అబూ ఉబైద (రజి) ముసల్మానులను ఉద్దేశించి ఓ అల్లాహ్ దాసులారా! ఏనుగులపై దాడులు చేసి వాటి తొండాలను నరికివేయుమని ఆదేశించిరి. హ॥్రజత్ అబూ ఉబైద ఇలా ఆదేశించిన తరువాత స్వయముగా వారు ముందుకు వచ్చి ఒక ఏనుగుపై దాడి చేసి దాని తొండమును నరికి వేసిరి. మిగిలిన ఇస్లామీయ సైన్యం కూడ ఈ దృశ్యాన్ని చూసి ఎంతో ఉత్సాహంగా యుద్ధం చేయసాగిరి. ఎన్నో ఏనుగుల తొండెములను, కాళ్ళను నరికి వాటిపై నుండి యుద్ధం చేయుచున్న వారిని హతమార్చిరి. అనుకోకుండా హ॥్రజత్ అబూ ఉబైద (రజి) ఒక ఏనుగు ముందుకు వచ్చిరి. వారు (రజి) దానిపై దాడి చేసి దాని తొండెమును నరికివేసిరి. కాని వారు (రజి) ఆ ఏనుగు కాళ్ళక్రిందికి వచ్చిరి. అలా వారు (రజి) ఏనుగు కాళ్ళ క్రింది నలిగి వీరమరణం పొందిరి. హ॥్రజత్ అబూ ఉబైద్ (రజి) వీర మరణం పొందిన తరువాత ఏడుగురు నాయకులు వరుసగా ఇస్లామీయ పతాకమును ఎత్తుకొని, పోరాటం చేస్తూ వారు కూడ వీరమరణం పొందిరి. ఎనమిదవ నాయకుడు హ॥్రజత్ ముసన్నా (రజి). వీరు ఇస్లామీయ పతాకమును ఎత్తుకొని ఎంతో ఉత్సాహముతో యుద్ధం చేయాలని సంకల్పించిరి. కాని అప్పటికే ఇస్లామీయ సైన్యం పట్టు తప్పి పోయింది. వరుసగా ఏడుగురు నాయకులు వీరమరణం పొందడంను చూసిన ఇస్లామీయ సైన్యం అటుఇటు పరుగెత్తడం ప్రారంభించినది. కొందరు ఏమి తోచక నదిలోకి దూకినారు. అయినా కూడ హ॥్రజత్ ముసన్నా (రజి) మరియు వారి అనుచరులు ఎంతో ధైర్యముగా యుద్ధం చేయసాగిరి. చివరికి ముసన్న (రజి) కూడ గాయపడిరి. అయినా కూడ వారు (రజి) పోరాడుతూనే ఫరాత్ నదిని దాటుచు తిరిగి వచ్చిరి. ఈ యుద్ధంలో ముసల్మానులకు చాలా నష్టం వాటిల్లింది. నాలుగు వేల మంది ఇస్లామీయ సైన్యం వీరమరణం పొందినది. ఈరానీయులలో ఆరు వేల మంది మరణించిరి. (తారీఖ్ ఇబ్నే ఖల్దూన్ (అనువాదం) హకీం అహ్మద్ హుస్సేన్ అలహాబాది, సంపుటి 3, పుట 270-273, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2003)

మొత్తానికి ఈ యుద్దం చేయుటకు గల ముఖ్య కారణం ఈరానీయులు పదే పదే దాడులు చేయుచుండిరి. వారి దాడులను తిప్పికొట్టుటకు వారితో యుద్ధం చేయుటకు అనుమతిని తీసుకొనిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ॥్రజత్ సహల్ బిన్ అతీఖ్. కొన్ని కథనాలలో వీరి పేరు సుహైల్ అని కూడ పేర్కొనడం జరిగింది. వీరి తల్లి గారి పేరు జమీలా బిన్త్ అల్కామా. హ॥్రజత్ సహల్ బిన్ అతీఖ్ 70 మంది అనుచరులతో కలిసి ద్వితీయ అఖ్బ బైఅత్‌లో పాల్గొనిరి. వీరు బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొను సత్కారము పొందిరి. ( అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 387, సహల్ బిన్ అతీఖ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 578, సమల్ బిన్ అతీఖ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ॥్రజత్ సుహైల్ బిన్ రాఫిఅ (రజి). హ॥్రజత్ సుహైల్ బిన్ రాఫిఅ బనూ నజ్జార్ తెగకు చెందిన వారు. మస్జిద్ నబ్వీ నిర్మించబడిన స్థలము వీరి మరియు వీరి సోదరులు హ॥్రజత్ సహల్‌కు చెందిన ఆస్థి. వీరి (రజి) తల్లి గారి పేరు జుఘైబా బిన్తే సహల్. హ॥్రజత్ సుహైల్ బదర్, ఉహద్, ఖందక్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హ॥్రజత్ ఉమర్ ఖిలాఫత్ హయాంలో వీరు (రజి) మృతి చెందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 372, సుహైల్ బిన్ రాఫిఅ, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ఆ౦ హ॥్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మదీనా ప్రస్థానమును

గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) లిఖించిన రచనను ఇక్కడ ప్రస్తావించెదను. వారు(రజి) ఇట్లు వ్రాసిరి.

"హుజూర్ (స) మదీనాలో ప్రవేశించగానే ప్రతి ఒక్కరు హుజూర్ (స)ను తమ ఇంట్లో బస చేయించుకొనుటకు తహతహలాడు చుండిరి. హుజూర్ (స) ఏ వీధిలో నుండి ప్రయాణించినను ఆ వీధిలో గల ప్రతీ కుటుంబీకులు తమ తమ గృహాల ముందు నిలబడి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు స్వాగతం పలుకసాగిరి. ప్రతి ఒక్కరు హుజూర్ (స)తో ఓ రసూలుల్లాహ్! ఇది మా గృహము, ఇది మా ధనము, ఇవి మా ప్రాణాలు, ఎల్లప్పుడు మీకై అంకితమై ఉండును. ఓ రసూలుల్లాహ్! మేము మీకు రక్షణ కల్పించుటకు కూడ సరిపోవుదుము, కావున మీరు మా గృహంలో బస చేయుము అని విన్నవించుకోసాగిరి. మరి కొందరు ఏకముగా అమితానందముతో ముందుకు వచ్చి హుజూర్ (స) ను తమ ఇంట్లో బస చేయించుకొనుటకై హుజూర్ (స) ఒంటె ముక్కు త్రాడును పట్టుకోసాగిరి. కాని హుజూర్ (స) మాత్రం మీరు నా ఒంటెను వదిలి వేయండి, ఈ రోజు ఈ ఒంటే అల్లాహ్ ఆదేశాను సారం నడుచుకొనును అని," (దేవుని ఆదేశానుసారం నడుచుకొనును. అల్లాహ్ తాలా ఎక్కడ ఇష్టపడునో అక్కడే ఈ ఒంటే కూర్చొనును) "దేవుడు కోరుకున్న చోటనే ఈ ఒంటే నిలబడుతుంది అని ప్రతి ఒక్కరికి సమాధానమిస్తూ వచ్చిరి. చివరికి ఆ ఒంటే బనూ నజ్జార్ తెగకు చెందిన అనాథల స్థలము వద్ద చేరుకొని ఆ స్థలములో నిలబడినది. అప్పుడు హుజూర్ (స) "మేము ఇక్కడే ఉండాలని అల్లాహ్ కోరినట్లు ఉన్నాడు" అని తెల్పిరి. ఆ తరువాత ఈ స్థలము ఎవరిది? అని హుజూర్ (స) ప్రశ్నించగా, ఆ అనాథల సంరక్షకుడు ముందుకు వచ్చి ఓ రసూలుల్లాహ్ ఇది ఫలాన ఫలాన అనాథ బాలుల స్థలమని తెల్పుచూ ఇది మీ కొరకు అంకితమని విన్నవించుకొనిరి. అప్పుడు హుజూర్ (స) మేము ఎవరి స్థలమును ఉచితముగా తీసుకోకూడదు అని తెల్పి ఆ స్థలానికి వెలను నిర్ణయించిరి. అలా హుజూర్ (స) ఆ స్థలములో మస్జిద్‌ను మరియు వారి గృహాలను నిర్మించుకోవాలని నిశ్చయించుకొనిరి. " (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 228)

ఈ ప్రస్థాన విషయమును తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా పేర్కొనిరి.

"మదీనాలో అన్నింటి కన్న ముందు ప్రారంభించిన పని మస్జిద్ నబ్వీని నిర్మించడం. ఏ స్థలములో హుజూర్ (స) ఒంటే వచ్చి నిలబడినదో ఆ స్థలము మదీనాకు చెందిన సహల్ మరియు సుహైల్ అనబడే ఇద్దరు ముసల్మాను బాలుర స్థలము. ఇరువురు హజ్రత్ సఅద్ బిన్ జురారహ్ సంరక్షణలో ఉ ండసాగిరి. ఇదొక కంచె చేను. "అనగా నిర్మానుషంగా, నిరుపయోగముగా ఉన్నటువంటి స్థలము" ఆ స్థలములో అక్కడక్కడ కొన్ని ఖర్జూర చెట్లు గలవు. " ఒకటి రెండు చెట్లు ఉండేవి" ఆ స్థలపు రెండవ భాగంలో కొన్ని పాడుబడిన నిర్మాణాలు ఉండేవి. " కూలిపోయిన ఇండ్లు, మట్టి దిబ్బలు ఉండేవి." ఆ స్థలమును ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ మరియు తమ నివాస గృహాలకు యోగ్యమైనదిగా భావించిరి. అందుకే పది దీనారులకు....... ఆ స్థలమును హుజూర్ (స) కొనుగోలు చేసిరి. ఆ తరువాత స్థలమును చదును చేసి, చెట్లను కొట్టివేసి, మస్జిద్-ఏ-నబ్వీ నిర్మాణం చేపట్టిరి."

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 269, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి))

మరొక కథనములో ఆ స్థలమును కొనుగోలు చేయుటకు హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ (రజి) డబ్బు చెల్లించినట్లు గలదు. (షరహ్ జర్కాని, సంపుటి 2, పుట 186, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996)

మరల ఇలా లిఖించబడెను. ఆ స్థలమును చదును చేసి, చెట్లను నరికివేసి మస్జిద్-ఏ- నబ్వీ నిర్మాణం ప్రారంభించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా దుఆ చేసి పునాది రాయి వేసిరి. ఖబా మస్‌జిద్ నిర్మించినట్లే అనుచరులు మేస్త్రీలు, కూలీల రూపంలో పని చేసిరి. ఇందులో ఒక్కోసారి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ స్వయంగా పాల్గొనేవారు. అనుచరులు అప్పుడప్పుడు ఇటుకలను మోస్తూ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ అన్సారి గారి ఈ పంక్తిని పాడేవారు.

" హాజల్ హిమాలు లా హిమాల ఖైబర్ – హాజా అబర్రు రబ్బనా వ అత్‌హర్.

అనగా ఈ బరువు జంతువులపై తీసుకొచ్చిన ఖైబర్ వ్యాపార సంపదకు చెందిన ధనం కన్న అధిక బరువును కల్గి లేదు. కావున ఓ మా దైవమా! ఇది నిష్టాపరత, ధార్మికతతో కూడిన బరువు. దీనిని కేవలం నీ ప్రీతి ప్రాతలగుటకు మాత్రమే మోయుచున్నాము. మరి కొన్ని సందర్భాలలో అనుచరులు పనులు చేస్తూ అబ్దుల్లాహ్ బిన్ రవాహ గారి ఈ పంక్తిని కూడ పాడేవారు.

" అల్లాహుమ్మ ఇన్నల్ అజ్ర అజ్రుల్ ఆఖిరహ్ – ఫర్‌హమిల్ అన్సార వల్ ముహాజిరా"

అనగా, ఓ మా అల్లాహ్! అసలు ప్రతిఫలం పరలోకంలో లభించనట్టి ప్రతిఫలం. కావున నీవు నీ అనుగ్రహముతో అన్సార్‌లపై, ముహాజిర్‌లపై కరుణను కురిపించుము. అనుచరులు ఈ పంక్తిని లేదా పంక్తులను పాడుచున్నప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారితో ఈ పంక్తులను పాడేవారు. అలా చాలా కాలం శ్రమించిన తరువాత మస్జిద్ నిర్మాణం పూర్తి అయినది. మస్జిద్‌ను రాళ్ళతోకూడిన కంకరతో, ఇటుకలతో నిర్మించిరి. మధ్యలో కర్రలతో స్థంభాలను నిలబెట్టిరి. ఆ కాలంలో పటిష్ట నిర్మాణం కొరకు కర్రలను గుద్రముగా నిలబెట్టి వాటి మధ్యలో ఇటుకలతో, మట్టితో కూడిన గోడలను నిర్మించేవారు. ఫలితముగా అవి పటిష్టముగా ఉండేవి. ఆ కాలంలో వాటినే స్థంభాలుగా ఉపయోగించేవారు. పైకప్పుకోసం ఖర్జూర కొమ్మలు, ఆకులు మొదలగు వాటిని ఉపయోగించేవారు. మస్జిద్ లోపలి భాగంలో కూడ పై కప్పుకు ఆసరగా ఉండుటకు ఈ స్థంభాలనే ఏర్పాటు చేసేవారు. ఆకాలంలో ఇంకా మెంబర్ (ఇమాం నిలబడి ఉపన్యసించు స్థలం) ఉనికిలోకి రాకుండెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌లో ఉన్నటువంటి ఏదో ఒక స్థంభమును ఆసర చేసుకొని నిలబడి జుమా ప్రసగం చేసేవారు. మస్జిద్‌లోని క్రింది భాగం మట్టితో చదునుచేయబడి మాత్రమే ఉండేది. వర్షా కాలంలో అధికముగా వర్షాలు కురిసినప్పుడు పై కప్పు కురుస్తుండేది. దాని ఫలితముగా క్రింద మొత్తం బురద బురదగా ఏర్పడేది. ఈ బాధను చూడలేక తరువాత కంకరతో చదును చేసి గట్టిగా చేశారు. చిన్న చిన్న రాళ్ళలను మస్జిద్‌లో పేర్చడం జరిగింది. మొదట్లో మస్జిద్ ముఖము బైతుల్ ముఖద్దస్ వైపు ఉండునట్లు నిర్మాణం చేసేవారు. ఆ తరువాత ఖిబ్లాను మార్చుమని ఆదేశించిన సమయంలో మస్జిద్ ముఖమును ఖాన కాబావైపు మార్చడం జరిగింది. మస్‌జిద్ పై కప్పు ఎత్తు అప్పుడు పది ఫీట్లు యుండెను. పొడవు 105 ఫీట్లు యుండెను. వెడల్పు 90 ఫీట్లు యుండెను. ఆ తరువాత కాలంలో మరల పొడిగించడం జరిగింది. ఈ 105 మరియు 90 ఫీట్ల వైశాల్యము గల మస్జిద్‌లో సుమారు 1500ల నుండి 1600 మంది వరకు నమాజ్ సల్పేవారు.

మస్జిద్‌కు అనుసంధానం చేస్తూ మూలకు ఒక వరండా మాదిరిగా నిర్మించిరి. దానిని సుఫ్ఫ అనేవారు. గృహము లేని నిరుపేద ముహాజిర్లు ఇక్కడ వుండేవారు. వీరు ఇక్కడే వుండేవారు. అస్‌హాబుస్సుఫ్ఫ అనబడేవారు. వీరు రాత్రింభవళ్ళు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంతో ఉండడం, ప్రార్ధనలు చేయడం, పవిత్ర ఖుర్ఆన్‌ను పఠించడం తమ దినచర్యగా కొనసాగించేవారు. వీరికి ఎలాంటి ఆధాయ మార్గాలు ఉండేవి కావు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా వీరి మంచి చెడులు చూసుకునేవారు. ఎప్పుడు ఏ విధమైన బహుమానములు వచ్చినను లేదా తమ గృహములో ఏమైన ఉన్నచో వెంటనే హుజూర్ (స) వీరి కొరకు ఒక భాగాన్ని వేరు చేసేవారు. వారి అన్నపానియాలను ఎక్కువగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమకూర్చేవారు. కొన్ని సార్లు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ఉపవాసం ఉంటూ ఇంట్లో ఉన్న పదార్థాలను ఈ అస్సుహాబే సుఫ్ఫా కొరకు పంపేవారు. అన్సార్‌లు కూడ తమ సామర్థ్యం మేరకు వీరికి ఆతిథ్య మర్యాధలు చేసేవారు. వారి కోసం ప్రత్యేకముగా ఖర్జూర ఫలములతో కూడిన గుచ్చలను తీసుకవచ్చి వారి నివాసంలో వ్రేలాడ దీసేవారు. అయినా కూడ వారి పరిస్థితి చాలా ధీనముగా ఉండేది. కొన్ని సార్లు వారు ఆకలితో అలమడించేవారు. ఈ స్థితి చాలా కాలం వరకు కొనసాగుతూనే యుండేది. కొంత కాలము తరువాత విస్తరించిన మదీనా నగరంలో వారికి పనులు లభించసాగినవి. కూలి పనులు కూడ చేసేవారు. కొంత మేరకు జాతీయ ఆర్థిక సంస్థ (బైఅతుల్ మాల్) నుండి సహాయ సహకారములు అందుచుండేవి. పరిస్థితులు చక్కబడిన తరువాత వారికి సహాయ సహకారములు లభించ సాగాయి.

మస్‌జిద్‌కు అనుసంధానం చేస్తూ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి

వసల్లం నివాసం కొరకు గృహము నిర్మించిరి. గృహము అంటే 10, 15, ఫీట్ల ఒక గది నిర్మించిరి. ఈ గది నుండి మస్‌జిద్‌లోనికి ప్రవేశించుటకు ఒక ద్వారమును కూడ ఏర్పాటు చేసిరి. ఈ ద్వారము గుండా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ కొరకు మస్‌జిద్ లోనికి ప్రవేశించే వారు. తరువాత కాలంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరిన్ని వివాహములు చేసుకున్నప్పుడు ఆ గదితో పాటు అవసరము మేరకు గదులు నిర్మించబడెను. అనంతరం మస్‌జిద్ చుట్టు ప్రక్కల మరికొందరు అనుచరులు కూడ గృహములు నిర్మించుకొనిరి.

మదీనాలో ఈ విధంగా మస్‌జిద్ నబ్వీ నిర్మించబడెను. ఆ కాలములో జాతీయ కార్యక్రమాలు చేపట్టుటకు మరో ప్రజా భవనము లేనందున ప్రభుత్వ భవనముగా కూడ ఈ మస్‌జిద్ ఉపయోగపడేది. దీనినే కార్యాలయముగా, దీనినే ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశ మందిరముగా ఉపయోగించే వారు. ఇక్కడే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశాలను నిర్వహించేవారు. ఇక్కడే అన్ని రకాల అభిప్రాయములు సేకరించేవారు. ఇక్కడే వాజ్యముల తీర్పు వెలువడేది. ఇక్కడి నుండే ఆదేశములు వెలువడేది. ఇదే జాతీయ ఆతిథ్య గృహముగా యుండెను. అన్ని రకాల జాతీయ స్థాయి పనులు ఇక్కడే చేయబడేవి. అవసరమున్నచో ఇక్కడే యుద్ధ ఖైదీలను కూడ బంధించేవారు. అనగా ఈ మస్జిద్‌లోనే యుద్ధ ఖైదీలను బంధించేవారు. చాలా ఖైదీలు ముసల్మానుల ప్రార్ధనలను, వారి ప్రేమాభిమానాలను, వారి వ్యవహారములను చూసి ఇస్లాంను స్వీకరించినారు. మొత్తానికి ఈ విషయమును గూర్చి సర్ విలియం ముయూర్ కూడ తమ రచనలో చర్చించడం జరిగింది. ఇతడు ఒక అన్యారాధుడు. పైగా ఇస్లాంకు వ్యతిరేకముగా, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా చాలా రచనలు చేసినాడు. కాని అతడు ఈ విషయంను మాత్రం ఈ విధముగా చర్చించాడు.

“ ప్రాపంచిక దృష్టితో చూసినచో ఈ మస్‌జిద్ నిర్మాణ పరంగా అతి నిరాడంబరంగా, సాధారణంగా నిర్మించబడెను. కాని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ మస్‌జిద్ ఇస్లామీయ చరిత్రలో ఒక ప్రత్యేక స్థాయి కలిగియున్నది. దైవ సందేశహరులు, వారి అనుచరులు ఈ మస్‌జిద్‌లో తమ అధిక సమయము గడిపేవారు. ఇక్కడే ఇస్లామీయ సామూహిక నమాజ్ అధికారికంగా ప్రారంభమయ్యెను. ఇక్కడే ముస్లిములందరు తాజా దైవవాణిని వినుటకు శుక్రవారము రోజున ఎంతో వినమ్రతతో, భయంతో గుమికూడే వారు. ఇక్కడే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ విజయముల కొరకు పక్కా ప్రణాళికలు రచించేవారు. ఈ భవనంలోనే విజయము సాధించిన తెగలవారు, ఓటమిని చవిచూసిన లేదా పశ్చత్తాపపడిన తెగల బృందములు హుజూర్ (స) ముందే ప్రవేశపెట్టబడేవి. ఈ ఆస్థానము నుండే అరబ్‌లోని సుదూర ప్రాంతాలకు చెందిన తిరుగుబాటు దారులు భయముతో వణికిపోయే రాజ్యాధికార ఆదేశములు వెలువడేవి. తుదకు ఈ మస్‌జిద్‌తో అనుసంధానమై యున్న తమ సతీమణి ఆయిషా(రజి) గదిలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తుది శ్వాస విడిచిరి. ఇక్కడే తమ ఇద్దరు ఖలీఫాల మధ్యలో సమాధి చేయబడిరి.

ఈ మస్జిద్‌ను మరియు దానితో అనుసంధానం చేయుచు నిర్మించిన గదులు అన్ని 7 నుండి 8 మాసాల వ్యవధిలోనే నిర్మించబడ్డాయి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ నూతన గృహములో తమ శ్రీమతి హజ్రత్ సౌదా (రజి)తో కలసి ప్రవేశం చేసినారు. మరి కొందరు ముహాజిర్లు అన్సార్‌ల స్థలమును కొనుగోలు చేసి తమ గృహాలను కూడ ఈ మస్జిద్‌కు సమీపంలోనే నిర్మించుకున్నారు. మస్జిద్‌కు సమీపంలో స్థలం లభించనివారు మస్జిద్‌కు దూరముగా స్థలలాను కొనుగోలు చేసి గృహాలను నిర్మించుకున్నారు. మరి కొందరికి అన్సార్‌ల నుండి నిర్మించబడిన గృహములే లభించాయి.

(సీరత్ ఖాతమున్నబీయ్యిన్ పుట 269-271, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి))

ఇస్లాం గొప్ప కేంద్రముగా ఆవిర్భవించిన ఈ స్థలమును అందించు భాగ్యము పొందినందుకు హజ్రత్ సుహైల్, వారి సోదరుడు ఎంతో అదృష్టవంతులు.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ సాద్ బిన్ ఖైసమహ్. హజ్రత్ సాద్ బిన్ ఖైసమహ్ ఔస్ తెగకు చెందినవారు. వీరి తల్లి పేరు హిందె బిన్తె ఔస్. బద్రి అనుచరుడైన హజ్రత్ అబూ జయ్యాహ్ నుఉమాన్ బిన్ సాబిత్ (రజి) వీరి తల్లిగారి తరుపున సోదరుడగును. వీరికి అబూఖైసమా మరియు అబ్దుల్లాహ్ అనే బిరుదుఅ గలవు. హజ్రత్ సాద్ బిన్ ఖైసమహ్ మరియు హజ్రత్ అబూసల్మా బిన్ అబ్దుల్ అసద్ మధ్య ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరభావము ఏర్పాటు చేసిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 366-367, సఅద్ బిన్ ఖైసమ, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 429, సఅద్ బిన్ ఖైసమ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

బైఅతె అఖ్బ సానియా సందర్భమున ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ముస్లిముల కొరకు పన్నెండు నఖీబ్ (పర్యవేక్షకుల)ను నియమించిన వారిలో హజ్రత్ సాద్ కూడ ఒక పర్యవేక్షకుడు. 12 మంది పర్యవేక్షకులు ఏ విధముగా నియమించబడ్డారు? అనే అంశంపై మరియు వారి పేర్లు, వారి బాధ్యతలను గూర్చి తెల్పుచూ సీరత్ ఖాతమున్న బీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) ఇలా పేర్కొనిరి.

“ నబ్వీ 13వ సంవత్సరము జిల్‌హజ్జ మాసములో ఔస్, ఖజ్రజ్‌నకు చెందిన కొన్ని వందల మంది హజ్ చేయుటకై మక్కాకు వచ్చిరి. ఆ సమయంలో ఇస్లాంను స్వీకరించుటకు సిద్ధముగా ఉన్నవారు లేదా ఇస్లాంను స్వీకరించిన వారు 70 మంది ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకొనుటకు మక్కాకు వచ్చిరి. ముస్‌అబ్ బిన్ ఉమైర్ (రజి) కూడ వారితో ఉండెను. అప్పటికి ముస్‌అబ్ తల్లి గారు సజీవంగానే యుండిరి. కాని అన్యారాధ స్థితిలో యుండెను. అయినా కూడ ముస్‌అబ్ చాలా ప్రేమించేవారు. వారి తల్లిగారికి వారి రాక గురించి తెలియగా తనను ఒక్కసారి కలిసి తరువాత ఎక్కడికైన వెళ్ళవచ్చునని సమాచారంను పంపెను. కాని హజ్రత్ ముస్‌అబ్ (రజి) నేను ఇంత వరకు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకోలేదు. కావున హుజూర్ (స)ను కలిసిన తరువాత మిమ్ము చూచుటకు వచ్చెదనని సమాధానం పంపిరి. అలా వారు (రజి) ముందుగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మర్యాదపూర్వకముగా కలుసుకొనిరి. ఆ తరువాత ఒక ముఖ్యమైన పని ఉందని విన్నవించుకొని వారు (రజి) తమ తల్లిగారిని చూచుటకు వెళ్ళిరి. అప్పటికే వారి తల్లిగారు చాలా కోపంతో ఆవేశంతో యుండిరి. కావున వారి (రజి)ను చూడగానే కొద్ది సేపు కన్నీరుమున్నీరై ఆ తరువాత మరల ఫిర్యాదులు చేయడం ప్రారంభించినది. అందుకు ముస్‌అబ్ (రజి) అమ్మా, నేను నీకు ఒక మంచి ఉపాయంను చెబుతాను, అది నీకు చాలా ప్రయోజనంను చేకూర్చును. అన్ని రకాల సమస్యలకు పరిష్కారం కూడ అందులో గలదు అని సలహా ఇచ్చిరి. అందుకు వారి తల్లి గారు ఆ ఉపాయం ఏమిటి? అని అడిగి తెలుసుకొనిరి. అప్పుడు ముస్‌అబ్ (రజి) చాలా నెమ్మదిగా నీవు అన్యారాధనను వీడి ఇస్లాంను స్వీకరించుము, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించుము అని తెల్పిరి. వారి తల్లిగారు అన్యారాధనపై గట్టి నమ్మకాన్ని ఏర్పర్చుకున్నందున ఈ విషయం వినగానే గొడవ చేయడం ప్రారభించి, నక్షత్రాల సాక్షిగా తెల్పుచున్నాను నేను ఎన్నడు నీ ధర్మమును స్వీకరించను అని ఖరాఖండిగా తెలియజేసినది. ఆ తరువాత తమ బంధువులతో ముస్‌అబ్ ను పట్టుకొని బంధించుమని వారి బంధువులకు సంజ్ఞ చేసిరి. దీనిని గ్రహించిన హజ్రత్ ముస్‌అబ్ (రజి) అక్కడి నుండి తప్పించుకొని పారిపోయిరి.


మొత్తానికి హజ్రత్ ముస్‌అబ్ (రజి) ద్వారా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అన్సార్‌ల రాకను గూర్చిన సమాచారం అందినది. వారిలో కొందరు వ్యక్తిగతంగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి కూడ అయ్యారు. కాని ఆ సమయంలో అందరు ఒకేచోట సమావేశం కావలసిన అవసరం యుండెను. అనగా ఎవరికి తెలియని ప్రదేశంలో సమావేశం కావలసియుండెను. అందుకే హజ్ కార్యక్రమమును ముగించుకున్న తరువాత జుల్ హజ్జా మాసపు మధ్యరోజు నాటి రాత్రివేళ గత సంవత్సరము ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సమావేశం అయినా లోయలోనే సమావేశం కావాలని నిర్ణయించడం జరిగింది. తద్వారా ప్రశాంతమైన వాతవరణంలో ఒకే సమావేశంను ఏర్పాటు చేసి వివరముగా చర్చించుకోవచ్చునని భావించిరి. ఆ తరువాత ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయిత సమయానికి అందరు ఒకేసారి కాకుండా ఒక్కక్కరు, ఇద్దరు ఇద్దరుగా శత్రువులకు అనుమానం కలుగుకుండా ఆ లోయలోకి చేరుకోవాలని, ఒకవేళ ఎవరైన నిద్రిస్తున్నచో వారిని మేల్కొల్పకండి అని, ఇతరుల కోసం

ఎదురు చూడకుండా త్వరత్వరగా చేరుకోవాలని అన్సార్‌లకు సూచించిరి. ఆ క్రమంలోనే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణీత సమయములో ఒకవంతు రాత్రి గడిచిన తరువాత ఒంటరిగా ఇంటి నుండి బయలు దేరి మార్గములో ఇంకా ఇస్లాంలో ప్రవేశించకున్నను తమను ఆప్యాయంగా ప్రేమించే మరియు హాషిమ్ వంశానికి నాయకుడైన తమ చిన్నాన అబ్బాస్‌ను వెంట బెట్టుకొని ఇద్దరు కలిసి ఆ లోయకు చేరుకొనిరి. కొద్ది సమయములోనే అన్సార్ కూడ ఒక్కొక్కరు లేదా ఇద్దరిద్దరు అక్కడికి చేరుకొనిరి. వీరందరు 70 మందితో కూడిన అన్సార్‌లు, పైగా అందరు ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందినవారు. మొట్ట మొదట అబ్బాస్, అనగా హజ్రత్ అబ్బాస్ అప్పటి వరకు ఇస్లాంను స్వీకరించకుండిరి. ఇట్లు సంభాషణను ప్రారంభించిరి. ఓ ఖజ్రజ్ వర్గీయులారా! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ వంశములో గౌరవనీయులు, ప్రియమైనవారు. ఆ వంశము నేటి వరకు వారి(స) రక్షణ బాధ్యత చేపట్టుచున్నది. వారి(స)కి ఏ ఆపద వచ్చినను వారి వంశీయులు వారిని కంటికి రెప్పలా కాపాడుకున్నారు. కాని ఇప్పుడు ముహమ్మద్ తమ స్వస్థలమును వీడి మీ వద్దకు రావాలని నిర్ణయించుకున్నారు. కావున మీరు వీరిని తమ వద్దకు తీసుకొని పోదలచినచో అన్ని రకాలుగా వారికి రక్షణ కల్పించవలెను. ప్రతి శత్రువును ఎదిoరించుటకు సిద్ధముగా ఉండవలెను. ఒకవేళ మీరు ఇందుకు సిద్ధముగా యున్నచో మంచిది. లేనిచో ఇప్పుడే స్పష్టంగా చెప్పండి. ఎందుకనగా స్పష్టమైన విషయము అన్నివేళల ఉత్తమముగా యుండును. అప్పుడు అన్సార్ తెగలలో ఒక పెద్ద వయస్కులు, ప్రభావశీలురైన వ్యక్తి బరా బిన్ మారూర్, ఓ అబ్బాస్! మేము మీ ఉపన్యాసమును విన్నాను. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా సంభాషించాలి, మాపై మోపవలసిన బాధ్యతలను గూర్చి మాకు తెలియపర్చాలని మేము ఆశించుచున్నామని విన్నవించుకోనిరి. అప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఖుర్‌ఆన్‌లోని కొన్ని సూక్తులు చదివి వినిపించిరి. అనంతరం సంక్షిప్త ఉపన్యాసములో ఇస్లాం బోధనను తెలిపిరి. దైవ హక్కులు, మానవ హక్కులను వివరించుచు మీరు మీ సమీపులను, బంధువులను రక్షించినట్లే అవసరమేర్పడినచో నాతో వ్యవహరించవలెనని మాత్రమే నేను ఆశించుచున్నాను అని తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఉపన్యాసమును ముగించగానే బరా బిన్ మారూర్ అరబ్ ఆచారము ప్రకారము హుజూర్ (స) హస్తమును తమ చేతిలో పెట్టుకొని ఇట్లనిరి. ఓ దైవ ప్రవక్తా! మిమ్ములను సత్యము, నిజముతో పంపిన అల్లాహ్ తఆలా ప్రమాణము. మేము మా ప్రాణముల వలె మీకు రక్షణ కల్పింతుము. మేము ఖడ్గముల నీడన పెరిగినాము. ఇలా బరా బిన్ మారూర్ మాట్లాడుచుండగానే ఆ సమావేశంలో కూర్చొని ఉన్నటువంటి అబుల్ హైసమ్ బిన్ త్తహియాన్ అను వ్యక్తి వారి మాటలను అడ్డుకొనుచు ఓ రసూలుల్లాహ్! (వీరు కూడ ఇస్లాంను స్వీకరించిరి) యస్రబ్‌కు చెందిన యూదులతో మాకు చాలా కాలంల నుండి సత్సంబంధాలు గలవు. చాలా కాలం నుండి పరిచయం గలదు. మేము మీకు సహకరించడం వలన ఆ సత్సంబంధాలు తెగిపోవును. కావున అల్లాహ్ తాలా మీకు విజయమును చేకూర్చిన తరువాత మీరు తిరిగి మీ స్వస్థలమునకు వచ్చినచో మేము రెండింటికి చెడ్డ వారమగుదుము అని తన భయమును వెల్లడించెను. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వు చిందిస్తూ అలా ఎన్నడు జరుగదని, మీ రక్తమే నా రక్తమని, మీ మిత్రులే నా మిత్రులని, మీ శత్రువులే నా శత్రువులని వారికి నమ్మకంను కల్గించిరి. అప్పుడు అబ్బాస్ బిన్ ఉబదత్ అన్సారితమ మిత్రులందరిని చూస్తూ ఇట్లు ప్రశ్నించెను. ఓ ప్రజలారా! ఈ వాగ్దానము, ఈ ప్రమాణంను గూర్చి మీకేమైన అర్థమవుచున్నదా?, దీని అర్థం మీరు ప్రతి నల్లజాతి వాడిని, ప్రతి తెల్లజాతి వాడిని, ప్రతి ఎర్రజాతి వాడిని ఎదురించుటకు సిద్ధముగా ఉండవలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వ్యతిరేకించు ప్రతి ఒక్కరితో పోరాడుటకు మీరు సిద్దముగా ఉండవలెను. అన్ని రకాల త్యాగాలకు సిద్దముగా ఉండవలెను అని వివరించెను. అందుకు అక్కడున్న వారందరు మేము అర్థం చేసుకున్నాము కాని, ఓ రసూలుల్లాహ్ వీటికి ప్రతిఫలముగా మాకు ఏమి లభిస్తుంది? అని ప్రశ్నించిరి. (వారందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఓ రసూలుల్లాహ్! ఇవన్ని చేయుటకు మేము సిద్దముగా ఉన్నాము కాని వీటికి ప్రతిఫలముగా మాకు ఏమి లభిస్తుందని ప్రశ్నించిరి.) అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీకు అనుగ్రహాలన్నింటిలో గొప్ప అనుగ్రహమైనటు వంటి దేవుని స్వర్గం లభిస్తుందని సమాధానమిచ్చిరి. అప్పుడు అందరు ముక్త కంఠముతో మాకు ఈ క్రయవిక్రయం ఇష్టమేనని తెల్పుచూ ఓ రసూలుల్లాహ్! మీరు మీ హస్తమును ముందుకు చాపుము అని విన్నవించుకొనిరి. అప్పుడు వారు(స) తమ హస్తము ముందుకు చాపగా, ఈ 70 మంది త్యాగమూర్తుల బృందము రక్షణ ఒప్పందములో వారి హస్తమున అమ్మబడిరి. ఈ బైఅత్‌ను బైఅతె అఖ్బ సానియా అంటారు.

బైఅత్ తర్వాత ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. మూసా(అ) తమ జాతిలో నుండి పన్నెండు మంది పర్యవేక్షకులను నియమించిరి. వారందరు మూసా(అ) వైపు నుండి వారి జాతిప్రజలను పర్యవేక్షిస్తూ, కాపాడుకున్నారు. కావున నేను కూడ మీలో నుండి 12 మందిని పర్యవేక్షకులుగా నియమించెదను. వారు కూడ మీమ్ములను పర్యవేక్షిస్తూ, మిమ్ములను కాపాడుదురు. వారు నా దృష్టిలో ఈసా అనుచరులను పోలినట్లు ఉందురు. నా వద్ద వారు వారి జాతి ప్రజలకు సమాధానమునిచ్చు వారిగా ఉ ందురు. కావున మీరు మీకు నచ్చిన వారి పేర్లను ఎన్నుకొని నాకు తెలుపుమని వారిని ఆదేశించిరి. ఆ విధముగా 12 మంది పర్యవేక్షకులు ఎన్నుకోబడ్డారు, వారిపట్ల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సముఖతను చూపుతూ, వారిని ఒక్కొక్క తెగకు ఒక్కొక్క పర్యవేక్షకునిగా నియమించిరి. వారి బాధ్యతలను వారికి తెలియపర్చిరి. కొన్ని తెగలపై ఇద్దరు ఇద్దరు పర్యవేక్షకులను నియమించిరి. మొత్తానికి ఆ 12 మంది పర్యవేక్షకుల పేర్లు ఇట్లు గలవు. అస్అద్ బిన్ జరారహ్, ఉసైద్ బిన్ హుజైర్, అబుల్ హైసమ్ మాలిక్ బిన్ తైహాన్, సాద్ బిన్ ఉబాదహ్, బరా బిన్ మారూర్, అబ్దుల్లాహ్ బిన్ రవాహ, ఉబాదహ్ బిన్ సామిత్, సాద్ బిన్ రబీఅ, రాఫిఅ బిన్ మాలిక్, అబ్దుల్లాహ్ బిన్ అమ్రూ, సాద్ బిన్ ఖైసమ్, (వీరిని గూర్చియే నేడు ప్రస్తావించడం జరుగుచున్నది, వీరు కూడ ఆ 12 మంది పర్యవేక్షకులలో ఒకరు) మున్జిర్ బిన్ అమ్రూ.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 227-232, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి))

మదీనా ప్రస్థానం చేసిన సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా ఖుబాలో ఉన్నటు వంటి హజ్రత్ కుల్సూమ్ బిన్ అల్ హిదమ్ (రజి) గృహములో బస చేసిరి. కొన్ని కథనాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ ఖైసమ గృహములో బసచేసినట్లు గలదు. మరి కొన్ని కథనాలలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ కుల్సూమ్ బిన్ అల్ హిదమ్(రజి) గృహములోనే బసచేసినారు, కాని ఇతరులతో కలవడం కోసం బయటికి వెళ్ళినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ ఖైసమా గృహములో భేటి అయ్యేవారని గలదు. (అల్ సీరతున్నబివియ్యాతు లి ఇబ్నే కసీర్ పుట 215-216, ఫసల్ ఫి దఖూలిహి అలైహిస్సలాం... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2005)




బైఅత్ అఖ్బా ఊలా (మొదటి అఖ్బా బైఅత్) తరువాత ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి)ను మదీనాలోని ముసల్మానుల శిక్షణ కొరకు పంపించిరి. కొన్ని రోజుల తరువాత వారు హుజూర్ (స)ను జుమా నమాజ్ చదువించుటకు అనుమతిని కోరగా, హుజూర్ (స) జుమా నమాజ్ చదువించుటకు వారికి అనుమతినిచ్చిరి. ఆపై జుమా నమాజ్ సల్పుటకు కొన్ని సూచనల నిచ్చిరి. కావున వారు ఆ సూచనలకు అనుగుణముగా మదీనాలో మొదటి జుమా నమాజ్‌ను హజ్రత్ సఅద్ బిన్ ఖౌసమ(రజి) గృహములో చదువించినారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 87-88, ముస్అబ్ బిన్ అల్ ఖైర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

ఇది అత్తబుకాతుల్ కుబ్రాకు చెందిన ఆధారము. హజ్రత్ సాద్ బిన్ ఖైసమహ్‌కు ఖుబాలో ఒక బావి యుండేది. దాని పేరు అల్‌ఘరస్. ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బావి నుండి మంచి నీళ్లు త్రాగేవారు. ఇది స్వర్గపు చెలిమలలోని ఒక చెలిమ అని, దీని నీళ్లు చాలా తియ్యగా యున్నవని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బావి నిటిని గూర్చి పొగిడిరి. అనగా చాలా తీయని, చల్లని నీరు అని అర్థం. ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమ పదించిన తర్వాత వారిని ఈ బావి నీటితోనే స్నానం చేయించిరి. హజ్రత్ అలీ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లని యుండిరి. నేను మృతి చెందినచో ఘరస్ బావి నుండి ఏడు కుండల్లో నీళ్లు తెచ్చి ఆ నీటితో నాకు స్నానం చేయించండి. అబూ జాఫర్ ముహమ్మద్ బిన్ అలీ ఇలా ఉల్లేఖించిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను మూడు సార్లు స్నానం చేయించినారు. హుజూర్ (స)ను రేగు ఆకులతో వేడిచేసిన నీటితో వారి దుస్తువులపైనే స్నానం చేయించిరి. అనగా హుజూర్ (స) దుస్తువులను విప్పలేదు. హజ్రత్ అలీ (రజి), హజ్రత్ అబ్బాస్(రజి), హజ్రత్ ఫజల్(రజి) కలిసి వారికి స్నానం చేయించిరి.మరొక కథనము ప్రకారం హజ్రత్ ఉసామ బిన్ జైద్ (రజి), హజ్రత్ షుక్రాన్ (రజి) హజ్రత్ ఔస్ బిన్ ఖౌలి (రజి)లు కూడ ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్నానం చేయించు కార్యక్రమములో పాల్గొన్నట్లు గలదు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 214, జికర్ గుసల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (సునన్ ఇబ్నే మాజా కితాబుల్ జనాయిజ్, బాబ్ మా జాఆ ఫి గుసలున్నబీయ్యి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 1468) (సబీలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 7, పుట 229, అల్ బాబుల్ అవ్వల్ ఫియిమా యస్తాఅజిబు లిహిల్ మాఇ, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)

ఖురైష్‌ల దౌర్జన్యములను తట్టుకోలేక మదీనాకు ప్రస్థానం చేసిన ముసల్మానులలో అనేకులు మొదట హజ్రత్ సఅద్ బిన్ ఖైసమ గృహములోనే బస చేసేవారు. అనగా హిజ్రత్ చేసి వచ్చిన ముసల్మానులు మొదట హజ్రత్ సఅద్ బిన్ ఖైసమ గృహములో కొన్ని రోజులుండేవారు. ఉదా॥ హజ్రత్ హంజా (రజి), మనకు లభించిన మరి కొన్ని పేర్లు ఇలా గలవు. ఉదా॥ హజ్రత్ హంజా (రజి), హజ్రత్ జైద్ బిన్ హారిస (రజి), హజ్రత్ అబే కబ్షా (రజి), వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు మిత్రులు, సేవకులు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) మొ॥వారు. వీరందరు ప్రస్థానం చేసి మదీనాకు చేరుకున్నప్పుడు మొదట హజ్రత్ సఅద్ బిన్ ఖైసమ (రజి) గృహములోనే బస చేశారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 6, 32, 36, 112, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

సులేమాన్ బిన్ అబ్బాన్ ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ కొరకు బయలు దేరినప్పుడు హజ్రత్ సాద్ బిన్ ఖైసమహ్ మరియు వారి తండ్రిగారు ఇద్దరు కలిసి యుద్ధములో పాల్గొనుటకు సంకల్పించిరి. ఈ విషయమును అనగా తండ్రి కుమారులు ఇద్దరు యుద్ధము కొరకు బయలు దేరుచున్నారనే విషయమును నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రస్తావించగా ఇద్దరిలో ఒక్కరు మాత్రమే పాల్గొనుటకు అనుమతి గలదని, కావున ఇద్దరు చిట్టి వేసుకోగలరని ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఆదేశించిరి. అప్పుడు హజ్రత్ ఖైసమహ్ తన కుమారుడైన సాద్‌తో ఇట్లనిరి. మనిద్దరిలో ఒక్కరికే మాత్రమే అనుమతి గలదు, కావున స్త్రీల రక్షణ కొరకు నీవు ఇక్కడే వుండుము. హజ్రత్ సాద్ " స్వర్గము కాక పోయినచో నేను మీకు తప్పక ప్రాధాన్యతనిచ్చేవాడిని. కాని నేను స్వయంగా అమరత్వాన్ని ఆశించుచున్నాను" అని తెల్పగా ఇరువురు చిట్టి వేసుకొనిరి. చిట్టిలో హజ్రత్ సాద్ పేరు వచ్చెను. కావున హజ్రత్ సఅద్ (రజి) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి బదర్ వైపు బయలు దేరిరి. అనంతరం బదర్ యుద్ధములో అమరులైరి. (అల్ ముస్తద్రిక్ అలల్ సహీహైయిన్ లిల్ హాకిమి సంపుటి 3, పుట 209, వ మిన్ మనాకిబ్ సఅద్ బిన్ ఖైసమ హదీస్ 4866, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

హజ్రత్ సఅద్ (రజి)ను అమ్రూ బిన్ అబ్దివుద్ అనే వ్యక్తి హతమార్చెను. మరో కథనము ప్రకారం వారి(రజి)ని తుఅయిమా బిన్ అద్ది హతమార్చినట్లు గలదు. తుఅయిమాను హజ్రత్ హంజా (రజి) బదర్ యుద్ధములో, మరియు అమ్రూ బిన్ అబ్దివ్వుద్‌ను హజ్రత్ అలీ (రజి) ఖందఖ్ యుద్ధములో హతమార్చిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 2, పుట 429, సఅద్ బిన్ ఖైసమ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హజ్రత్ అలీ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. బదర్ యుద్ధము రోజున సూర్యోదయము కాగానే ఒక కథనము ప్రకారం ముసల్మానుల మరియు అవిశ్వాసుల సైనికులు కలసిపోయినప్పుడు అనగా యుద్ధం చేయుచున్నప్పుడు నేను ఒక వ్యక్తిని వెంబడిస్తూ వెళ్ళగా ఒక ఇసుక దిబ్బపై హజ్రత్ సఅద్ బిన్ ఖైసమ (రజి) ఒక అన్యారాధుడితో పోరాడుచున్న దృశ్యమును చూశాను. చూస్తుండగానే ఆ అన్యారాధుడు హజ్రత్ సఅద్ (రజి)ను హతమార్చెను. ఆ అన్యారాధుడు ఇనుప కవచంతో సిద్ధము చేసిన దుస్తువులను ధరించి, గుర్రముపైస్వారి చేయుచు యుద్ధము చేయుచుండెను. ఆ తరువాత అతడు గుర్రము నుండి క్రిందికి దిగి నన్ను గుర్తుపట్టెను. కాని నేను అతనిని గుర్తు పట్టలేకుంటిని. అతడే స్వయముగా నన్ను యుద్ధం కోసం రెచ్చగొట్టెను. ఫలితముగా నేను అతని వైపు వెళ్ళాను. అతడు నా ముందుకు వచ్చి నాపై దాడి చేయుటకు ప్రయత్నించగా నేను క్రిందికి వంగి వెనుకకు జరిగినాను, అతడు ఎత్తు దిబ్బ నుండి క్రిందికి నా సమీపంనకు రావలెనని, అతడు ఎక్కువ ఎత్తులో ఉండకూడదని నేను కావాలనే అలా చేశాను. ఇది కూడ ఒక యుద్ధ నిబంధన. క్రిందికి రావలెను, సమీపంనకు రావలెను. ఎందుకనగా అతడు ఎత్తు నుండి నాపై దాడి చేయుట నాకు నచ్చలేదు. అలా నేను ఒక్క అడుగు వెనుకకు వేయగానే అతడు ఓ ఇబ్నే అబి తాలిబ్! ఎందుకు పారిపోవుచున్నావు? అని ప్రశ్నించెను. అందుకు నేను

ఖరీబున్ మఫర్రు ఇబ్నే షత్‌రా అని సమాధానమిచ్చాను. అనగా షత్‌రా కుమారుడు పారిపోవడం సాధ్యమేనా? అనగా అలా ఎన్నడు జరుగదు. అరబ్‌లలో ఇదొక జాతియ పదంగా మారిపోయింది. ఎందుకనగా చరిత్రలో ఈ విధముగా లిఖించబడింది. ఒక బంధిపోటు ప్రజలను దోచుకోవడానికి వచ్చేవాడు. ప్రజలు అతడిపై దాడి చేయగా పారిపోయేవాడు. కాని అతడు తాత్కాలికముగా పారిపోయేవాడు. అతడు సమయం చూసుకొని మరల దొచుకునేవాడు. కావున ఇదొక జాతియ పదంగా ఉచ్చరణలో కొనసాగిపోతుంది. పట్టు దొరకడం కోసం వెనుకకు జరిగి గట్టిగా దాడి

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**

| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)**

చేయడమంటే ఇదే. హజ్రత్ అలీ (రజి) ఇట్లనిరి. నా పాదలు స్థిరపడ్డాయి, అతడు కూడ నా సమీపంనకు చేరుకున్నాడు. ఈ క్రమంలోనే అతడు తన ఖడ్గముతో నాపై మరల దాడి చేసెను. ఆ దాడిని నేను నా డాలుతో అడ్డుకుంటూ నా ఖడ్గముతో అతని భుజముపై గట్టిగా దాడి చేయగా నా ఖడ్గము అతని భుజముపై ఉన్న ఇనుప వస్త్రమును చీల్చుకుంటూ అతని భుజమును గాయపర్చింది. నా ఖడ్గము దెబ్బ అతనిని మట్టు పెట్టుననే నమ్మకం నాకు గలదు. కాని ఇంతలోనే నా వెనుక భాగంలో ఖడ్గపు మెరుపు కనిపించెను. మరల ఇట్లనిరి. నేను రెండవ దాడి చేయుచుండగానే నా వెనుకాల ఖడ్గపు మెరుపు కనిపించినది. వెంటనే నేను క్రిందికి వంగినాను. వెనుక నుండి ఎవరో ఖడ్గముతో దాడి చేయుచుండిరి. నా ఎదుట ఉన్న శత్రువుపై ఎంత బలంగా ఆ ఖడ్గపు దాడి జరిగినదనగా, ఇనుప కవచంతో సహ మొండెము నుండి అతని తల తెగి క్రింద పడినది. హజ్రత్ అలీ (రజి) మరల ఇట్లనిరి. వారు ఎవరని నేను వెనుకకు తిరిగి చూడగా వారు హజ్రత్ హంజా (రజి). ఆ సమయంలో వారు (రజి) "నా దాడిని ఎదుర్కొనుము. నేను ఇబ్నే అబ్దుల్ ముతల్లిబ్‌ను" అని అతనితో అనుచుండిరి. (కితాబుల్ ముఘాజి, లిల్ వాఖ్దీ, పుట 92-93, బదర్ యుద్ధము, ఆలముల్ కుతుబ్ 1984,) (లుఘాతుల్ హదీస్ సంపుటి 2, పుట 431, ప్రచురణ అలీ ఆసిఫ్ ప్రింటర్స్ లాహోర్ 2005).

ఈ కథనమును ఆధారము చేసుకొని ఇట్లనిరి. ఫలాన వ్యక్తి ఫలాన వ్యక్తిని హతమార్చెను. కావున తెలియునదేమనగా తుఅయిమా బిన్ అద్ది హజ్రత్ సఅద్ (రజి)ను హతమార్చెను. ఆ తరువాత అతడు అక్కడే హతమార్చబడెను. మరో కథనము ప్రకారము బదర్ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట రెండు అశ్వములుండెను. ఒకదానిపై ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి), మరొక దానిపై హజ్రత్ సాద్ బిన్ ఖైసమహ్ (రజి) ప్రయాణించిరి. హజ్రత్ జుబైర్ బిన్ అవ్వామ్ (రజి), హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్(రజి)లుకూడ వంతుల వారీగా వాటిపై ప్రయాణించేవారు. (దలాయిలు నభువ్వత్ లిల్ బేహూఖి సంపుటి 3, పుట 110, సియాఖ్ ఖిస్స బదర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1988).

బదర్ యుద్ధములో ముసల్మానుల వద్ద ఎన్ని గుర్రాలు ఉండేవి?. అనే విషయంను గూర్చి చరిత్ర పుటలలో అనేక కథనాలు మనకు లభించును. హజ్రత్ మిర్జా బసీర్ అహ్మద్ అభిప్రాయము మేరకు బదర్ యుద్ధములో ముస్లిముల వద్ద 70 ఒంటెలు రెండు అశ్వములుండెను. (సీరత్‌ఖాతమున్నబీయ్యీన్ పుట 353, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి))

కాని మరి కొన్ని పుస్తకాలలో ముసల్మానుల వద్ద మూడు గుర్రాలు ఉన్నట్లుగా, ఐదు గుర్రాలు ఉన్నట్లుగా పేర్కొనడం జరిగింది. (షరహ్ జర్కాని సంపుటి 2, పుట 260, బాబ్ ఘజ్వతుల్ బదరుల్ కుబ్రా ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996) (అల్ సీరతుల్ హల్బియా సంపుటి 2, పుట 205, బాబ్ జికర్ ముఘాజియా సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002)

మొత్తానికి ఎన్ని ఆయుధాలున్నప్పటికి, ఎన్ని గుర్రాలు ఉన్నప్పటికి, వాటి సంఖ్య ఏమైనప్పటికి వాటిని అవిశ్వాసుల వద్ద యున్న ఆయుధములు, అశ్వములు, ఒంటెలకు పోటీగా లెక్కించలేము. కాని ముస్లిములపై దాడి చేయబడినప్పుడు అనగా బలవంతంగా యుద్ధములో నెట్టబడినప్పుడు, అవిశ్వాసులు ఇస్లాంను అంతము చేయాలని భావించి వచ్చినప్పుడు, విశ్వాసులు తమ ఆయుధములను చూడకుండా, గుర్రాలను లెక్కచేయకుండా అల్లాహ్ తఆలా కొరకు త్యాగములు సమర్పించిరి. వారి సమాధానమును చూసినచో వారికి ఈ ప్రపంచములో మరేలాంటి ఆకాంక్ష లేదని తెలుస్తుంది. ఇక్కడ కేవలం వారు కొరకు త్యాగాన్ని చేయుటకే ప్రాముఖ్యతనిచ్చిరి. అందుకే కుమారుడు తండ్రితో నేను ఈ విషయంలో నీకు ప్రాధాన్యతనివ్వను అని తెలిపెను. మొత్తానికి వారిలో ఒక గట్టి ఆంకాక్ష యుండెను. అల్లాహ్ తాలా వారి కోరికను స్వీకరించెను. ఫలితముగా విజయమును ప్రసాదించెను. అల్లాహ్ తఆలా అనుక్షణం ఈ అనుచరుల స్థాయి అంతస్థులను పెంచును గాక! (ఆమీన్).

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

## మసిహ్ మౌఊద్ డే సమావేశం

### జమాత్ అహ్మదియ్య బంగారమ్మ పేట, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

అల్లాహ్ తఅలా దయ వల్ల ది॥31-3-2019న జమాత్ అహ్మదియ్య బంగారమ్మ పేట, పశ్చిమ గోదావరి జిల్లాలో మసిహ్ మౌఊద్ డే సమావేషం ఘనంగా నిర్వంచిదం జరిగింది. ఈ జల్సాకు సదర్ జమాత్ అహ్మదియ బంగారమ్మ పేట అధ్యక్షత వహించినారు. ఈ సమావేశం తిలావత్ ఖుర్‌ఆన్ కరీమ్‌తో ప్రారంభించదం జరిగింది. చి॥ షేక్ అజ్హారుద్దీన్ ఖురాన్ పఠణము చేసినారు. అనంతరం చి॥ షేక్ పీర్ నజమ్ చదివి వినిపించినారు. అనంతరం మొదటి ఉపన్యాసం గౌ॥ ముహమ్మద్ ఖలీల్ (మొఅల్లిమ్ సిల్‌సిలా పట్టిసీమ) గారు "హజ్రత్ మసిహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారి జీవిత చరిత్ర" అనే అంశంపై ప్రసంగించినారు. అనంతరం రెండవ ఉపన్యాసం ముహమ్మద్ ఇస్మాయిల్ గారు " హజ్రత్ మసిహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారి అవతరణ ముఖ్యోద్దేశం" అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం ఈ సమావేశాన్ని దుఆతో ముగించడం జరిగింది.

ఈ జల్సాలో అహ్మదియ్య జమాత్ బంగారమ్మ పేటకు చెందిన సుమారు 25 మంది స్త్రీ, పురుషులు పాల్గోన్నారు.

ఇట్లు
ముహమ్మద్ ఇస్మాయిల్
, మొఅల్లిమ్ సిల్‌సిలా బంగారమ్మ పేట.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

## మసిహ్ మౌఊద్ డే సమావేశం

### జమాత్ అహ్మదియ్య పట్టిసీమ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్

అల్లాహ్ తఅలా దయ వల్ల ది॥23-3-2019న జమాత్ అహ్మదియ్య పట్టిసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలో మసిహ్ మౌఊద్ డే సమావేశం ఘనంగా నిర్వంచిదం జరిగింది. ఈ జల్సాకు సదర్ జమాత్ అహ్మదియఅధ్యక్షత వహించినారు. ఈ సమావేశం తిలావత్ ఖుర్‌ఆన్ కరీమ్‌తో ప్రారంభించడం జరిగింది. చి॥ షేక్ ఖలీల్ ఖురాన్ పఠణము చేసినారు. అనంతరం చి॥ షేక్ రహీమ్ నజమ్ చదివి వినిపించినారు. అనంతరం మొదటి ఉపన్యాసం గౌ॥ ముహమ్మద్ ఖలీల్ (మొఅల్లిమ్ సిల్‌సిలా పట్టిసీమ)గారు నజమ్ చదివి వినిపించినారు. అనంతరం మొదటి మొహమ్మద్ ఇస్మాయిల్ గారు " హజ్రత్ మసిహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారి అవతరణ ముఖ్యోద్దేశం" అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం రెండం ఉపన్యాసం గౌ॥ ముహమ్మద్ ఖలీల్ (మొఅల్లిమ్ సిల్‌సిలా పట్టిసీమ)గారు "హజ్రత్ మసిహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారు అహ్మదియ్య జమాత్ స్థాపణ" అనే అంశంపై ప్రసంగించినారు. అనంతరం ఈ సమావేశాన్ని దుఆతో ముగించడం జరిగింది. ఈ జల్సాలో అహ్మదియ్య జమాత్ పట్టిసీమకు చెందిన సుమారు 25 మంది స్త్రీ, పురుషులు పాల్గోన్నారు.

ఇట్లు
ముహమ్మద్. ఖలీల్ ,
మొఅల్లిమ్ సిల్‌సిలా పట్టిసీమ.

## ఖిలాఫత్ వ్యవస్థ విధేయత, దాని శుభములు

మన జీవిత ఉద్దేశము "మేము విన్నాము, మేము విధేయత వహించినాము", వినుము, విధేయత వహించుము అని మనము పదే పదే వినియున్నాము.

పవిత్ర ఖలీఫాల ఉపదేశము, సున్నత్ (పద్ధతి) ని అనుసరించమని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ఉపదేశమిచ్చిరి. హదీసులో ఇట్లు గలదు.

వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా ఆదేశమిట్లు గలదు. అల్లాహ్ భీతిని అవలంభించుము. మీ అధ్యక్షుడు హబషి బానిస అయినను అతని మాటను వినుము, విధేయత వహించుము. ఎందుకనగా నా తరువాత మీలో ఎవరైనా బ్రతికియున్నచో చాలా పెద్ద విభేదమును చూచు కాలము వచ్చును. కనుక మీరు ఆ సున్నితాల్దిలిఎలి పరిస్థితులలో నా, నాచే చే మార్గదర్శనము పొందిన పవిత్ర ఖలీఫాల పద్ధతిని అనుసరించుము. దానిని పట్టుకొనుము. దంతములతో గట్టిగా పట్టికోవలెను.
(ముస్నద్ అహ్మద్ సంపుటి 4 పుట 126, అబూదావూద్ కితాబుస్సున్నహ్)

దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"అల్లాహ్ అతని ప్రవక్త, నాయకుల విధేయత వహించుము. విధేయత ఎటువంటి విషయమనగా నిజమైన హృదయముతో వహించినచో హృదయములో ఒక కాంతి, ఆత్మలో ఒక అభిరుచి, కాంతి ఏర్పడును. విధేయత అవసరమున్నంత ఆసనాల అవసరం లేదు. కాని నిజమైన విధేయత తప్పనిసరి. ఇదే ఒక కష్టమైన విషయము. విధేయతలో తమ మనసు కోరికను బలిదానమివ్వవలెను. ఇది లేనిదే విధేయత వహించరాదు. మనసు కొరికే పెద్ద పెద్ద ఏకారాధకుల హృదయములో విగ్రహము కావచ్చును. అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ మీద ఎంతటి శుభము యుండెను. వారెంతగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతలో లీనమైన జాతిగా యుండిరి. విధేయత సూత్రములను పాటించనిదే ఏ జాతి, జాతిగా అనిపించదు, ఏ సమాజముతో ఐక్యత స్ఫూర్తి ఏర్పడదు". (తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మవౌద్ (అ). అన్నిసా అధ్యాయము సూక్తి 60 సంపుటి 2 పుట 246)

ఇంకా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు దీని గురించి ఇట్లనిరి.

"ఖిలాఫత్ భావమేమనగా ఖలీఫా నోటి నుండి ఒక మాట వెలువడగానే అప్పుడు సకల పథకములు, సమస్త ప్రతిపాదనలు, ప్రణాళికలన్నిటిని పారవేయవలెను. ఖలీఫా తరపున వెలువడిన ఆదేశపు పథకము, ప్రతిపాదన, ప్రణాళిక మాత్రమే లాభదాయకమగును. ఈ స్ఫూర్తి జమాఅత్‌లో ఏర్పడనంత వరకు ఖుత్బాలన్నియు వృథా, పథకములన్నియు నిరర్థకం, ప్రణాళికలన్నియు విఫలమగును".

(ఖుత్బా జుమా 24 జనవరి 1936)

ఇక నేనిప్పుడు ఖలీఫతుల్ మసీహ్ ఉపదేశములను ప్రవేశపెట్టెదను. ఇన్ షా అల్లాహ్. తద్వారా వర్తమాన ఖలీఫా సంపూర్ణ విధేయత వలన కలిగే ప్రయోజనమేమిటో మనకు తెలియును.

### భాగము - 1

హుజూరె అన్వర్ ఇట్లనిరి.

1) వర్తమాన ఖలీఫా మాటలను వినే ఉత్సాహము, వాటిని పాటించుట మీ మొదటి ప్రాధాన్యత కావలెను.
2) ఈ సంబంధ శుభముతో మీకు ప్రార్థన ఉత్సాహము కలుగును.
3) యుక్తవయస్సు అనగా యవ్వనము పవిత్ర వాతావరణములో గడిసిపోవును.
4) సామాజిక దుష్టత్వముల నుండి సురక్షితముగా యుందురు. ఈ శుభప్రదమైన వ్యవస్థతో సంబంధము వలన మీలో సత్కార్యములలో అహమహమిక స్ఫూర్తి ఏర్పడును.
5) మీరు వివిధ ప్రజా సేవ కార్యక్రమాలలో పాల్గొనగలుగుతారు.
6) మీకు గహా గొప్ప అభివృద్ధి లభించును. మీ విషయములను ప్రోత్సహించబడును.
7) ఖిలాఫత్ శుభప్రద వ్యవస్థతలో సబంధము కలిగియున్న ఫలితముగా మీ ధర్మము కూడ చక్కబడును. పరలోకము కూడ చక్కబడును.
8) మీకు ప్రాపంచిక విజయములు కూడ లభించును.
9) అన్నిటికంటే మించిన విషయమేమనగా మీరు ఆధ్యాత్మికతలో ప్రగతి చెంది, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందెదరు. (ఖుద్దాముల్ అహ్మదియ్య ఇజ్తిమా భారత్:15.10.2010)

### భాగము - 2

ఖిలాఫత్ శుభప్రదమైన వ్యవస్థతో ప్రయోజనము పొందుటకు మనపై గల బాధ్యత గురించి హుజూరె అఖ్దస్ ఇట్లు ఉపదేశించిరి.

1) ఖిలాఫత్‌తో తమ సంబంధమును దృఢపరచుటకు స్వయముగా కూడ కృషి చేయుము. తమ సంతానమును కూడ ఖిలాఫత్‌తో ప్రేమ, విధేయత గురించి ఉపదేశించుచుండుము. ఖిలాఫత్ ప్రాముఖ్యత పాఠము వారికి బోధించుచుండుము.
2) ఈ శుభప్రదమైన వ్యవస్థతో సంబంధము మీ జీవితములను పవిత్రము చేయును.
3) మీ సంతానము కూడ సత్కార్య మార్గములపై పయనించును. (లజ్న భారత్ ఇజ్తిమా 1.10.2010)

హుజూరె అఖ్దస్ ఇంకను ఇట్లనిరి.

1) ఈ విషయములన్నిటిని దృష్టియందుంచుకొని నా ఉపన్యాసములు, జుమా ప్రసంగాల పరంగా తమ ప్రణాళికలను రచించుము.
2) జీవితమంతా దీనిని ఆచరించుటకు ప్రయత్నించుము.
3) మీ ప్రతి కోరిక, ప్రతి ప్రణాళిక ఇమామ్ ఇష్టానుసారముండవలెను.
4) ఎల్లప్పుడు

### భాగము - 3

మనము వర్తమాన ఖలీఫా విధేయత వహించుచున్నామా లేదా ? దీనిని పరిశీలించుటకు గల పద్ధతేమిటి ?

ఈ విషయము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఇట్లు ఉపదేశించిరి.

1) ఇమామ్, ఖలీఫా అవసరమేమనగా విశ్వాసి ప్రతి అడుగు అతని అడుగులపై వేయును.
2) తమ ఇష్టము, కోరికలను అతని ఇష్టము, కోరిక అనుసారము చేయును.
3) తన ఆలోచనలను అతని ఆలోచనల ప్రకారము చేయును.
4) తన సంకల్పములను అతని సంకల్పముల ప్రకారము చేయును.
5) తన ఆశలను అతని ఆశయముల మేరకు చేయును.
6) తమ గొప్పతనములను అతని గొప్పతనముల ప్రకీరము చేయును.
7) హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లు ఉపదేశించిరి.

ఈ స్థానములో విశ్వాసి నిలిచినచలో అతనికి సఫలము, విజయము తథ్యము. (అల్‌ఫజల్ 4.9.2013)

### భాగము - 4

వర్తమాన ఖలీఫా విధేయతను జమాఅత్‌లో జారీ చేయుటకు ఒక మురబ్బి, ముబల్లిఘ్ చాలా గొప్ప పాత్ర పోషించును. ప్రతి మురబ్బి, ప్రతి ముఅల్లిమ్ వర్తమాన ఖలీఫా ఇచ్చిన కార్యాచరణను పాటించుటకు కృషి చేసినచో అతని ఆదర్శములు, ఉపదేశముతో ఇన్ షాఅల్లాహ్ జమాఅతులలో ఖలీఫా విధేయ పెరుగుచుపోవును.

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

1) కొందరు మురబ్బీలు చాలా విభిన్న రూపములో ఈ కార్యమును నిర్వహిస్తారు.
2) నా ఖుత్బా విషయములను వ్రాసుకుంటారు.
3) అనంతరం తమ పాఠములలో, తమ సమావేశములలో వారము మొత్తం ఏదో ఒక విషయమును తీసుకొని చెప్పుతుంటారు. తద్వారా దాని ప్రభావము జమాఅత్‌పై కూడ పడును.
4) పాఠము విని మా ధార్మిక వద్యావగాహన పెరిగినదని చాలా మంది నాతో వ్యక్తపరుస్తారు.
5) ఫలానా కార్యమును చేయు పద్ధతి మాకు తెలిసినది.
6) మన సోమరితనము దూరమగును.

భాగము - 5

నేటి కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములు గలవు. ఎమ్.టి.ఏ. యున్నది. ఎమ్.టి.ఏ.లో వర్తమాన కలీఫా ఖుత్బాలు వినుచున్నారు. ఇవన్ని యున్నను ముబల్లిఘీన్, పదవిదాలకు వారి బాధ్యతల గురించి హుజూరె అన్వర్ ఇట్లు తెలిపిరి.

కాని ఈ విషయములను తీసుకొని పదవిదారులు కూడ, ఇతర బాధ్యులు కూడ తమ పాఠములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైమిస్సలాం ఒక పంక్తిని వినిపించినారని కూర్చున్నచో.

2) ప్రజలు వర్తమాన కలీఫా ఖుత్బా వింటున్నారు. అందుకే పదే పదే వ్యక్తిగతంగా కూడ వివిధ సమావేహులలో కూడ ఆయా విషయములను గుర్తు చేయవలసిన అవసరం లేనిచో

3) గుర్తు చేయించవలసిన అవసరం లేదనుట పొరపాటగును.

4) వర్తమాన ఖలీఫా ఉపదేశముతో ప్రబావితం కానప్పుడు మా ఉపదేశముతో ఎలా ప్రభావితమైతారనే ఆలోచన కలుగుట కూడ పొరపాటే.

5) గుర్తు చేయుట చాలా అనివార్యము.

6) ఏది ఏమైనప్పటికి సహాయముల అవసరముండును. ఈ సహారాగా మారుట బాధ్యుల కర్తవ్యము.

7) కొందరు స్వయముగా కూడ నచ్చచెప్పుటకు ప్రయత్నిస్తారు. మేము ఖుత్బాను రెండు సార్లు లేదా మూడు సార్లు వినగా అప్పుడు అంశమును అర్థము చేసుకొన్నాము.

భాగము - 6

ముబల్లిఘీన్, ముఅల్లిమీన్‌లకు సూచనిలిచ్చుచు హుజూరె అన్వర్ ఇట్లు ఆదేశించిరి.

జమాఅత్‌ను ఖిలాఫత్‌తో జోడించుటకు ఎంత ప్రయత్నము చేయాలో అంత చేయడం లేదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి పేరున నేనింతకు ముందు కూడ ఒక సారి చెప్పినాను.

2) నేను చెప్పిన తరువాత ఇప్పుడు సమావేశములలో ఉపన్యాసములైతే మొదలైనాయి.

3) వర్తమాన ఖలీఫా మాటలను విని, వాటిని ఆచరించుటకు ప్రయత్నించాలనే విసయమును గట్టిగా నొక్కి చెప్పాల్సిన అవసరమున్నది.

4) ఖిలాఫత్‌తో తమ సంబంధమును పెంచుకొనుము.

5) ఈ విషయమును అర్థము చేసుకొనువారు తమ స్థితులలో అసాధారణ మార్పును భావింతురు.

6) వివాహము సందర్భమున ఖర్జూరములు పడాలని ప్రజలు తమ కొంగులను పరచుకొన్నట్లే పరచుకోవలెను. (కొన్ని చోట్ల ఖర్జూరములు పంచిపెట్టుతారు. ప్రజలు తమ కొంగులను పరచుకుంటారు)

7) ఇదే విధముగా జమాఅత్ సంస్కరణ కొరకు వర్తమాన ఖలీఫా ఏమి చెప్పినా దానిని వినవలెను. జమాఅత్ సభ్యులకు పదే పదే గుర్తు చేయవలెను. తుదకు అతి తక్కువ తెలివి గల వ్యక్తి కూడ అర్థము చేసుకోవలెను. ధర్మమును సరిగ్గా ఆచరించుటకు మార్గము పొందవలెను.

(ఖుత్బా జుమా 29 మే 2015)

భాగము - 7

హుజూరె అఖ్దస్ ఈ ఆదేశమును పాటించుటకు భారత దేశ ముబల్లిఘీన్, మఅల్లిమీన్ల కొరకు ఒక ప్రణాళిక రూపొందించబడినది. దానిని హుజూరె అఖ్దస్ ఆమోదించినారు.

(WTT. 7064/19.6.205)

ఈ ప్రణాళికలోని ఒక భాగమిట్లు గలదు.

1) హుజూరె అఖ్దస్ జుమా ఖుత్బాలు, ఇతర ప్రసంగాలను వినుటకు ముబల్లిఘీన్, ముఅలిమీన్లు బాధ్యులుగా చేయవలెను. ఇదే విధముగా హుజూరె అఖ్దస్ తరగతు (ఎమ్.టి.ఏ.లో ప్రసారమగు జామిఅ తరగతులు, వాఖిఫీనె నౌ తరగతులు, విద్యార్థులతో) తీసుకున్న తరగతుల నుండి పూర్తిగా లబ్ది పొందవలెను. బదర్ పత్రికలో ప్రచురితమైన హుజూరె అఖ్దస్ పర్యటనలు, సమావేశముల నివేదిక ముబల్లిఘీన్లు/ ముఅల్లిమీన్లు క్రమం తప్పకుండా పఠించవలెను.

ఈ భాగములోని ఒక ముఖ్యమైన కోణము.

2) "కేవలం చదవడం లేదా వినడం సరిపోదు. ఆయా ఉపదేశములలోని ముఖ్యమైన విషయాలను తమ డైరీలో వ్రాసుకొనుట కూడ వారి బాధ్యత అగును.ఆ డైరీ సమయానుసారము పరిశీలించబడును".

భారత దేశ ముబల్లిఘీన్లు, ముఅల్లిమీన్లు ఈ ఆదేశమును పాటించుటకు, ప్రతి రోజు తమదినచర్యను పరిశీలించుకొంటూ ఈ ఆదేశమును పాటించుచున్నారని ఆశించుచున్నాము. ఇన్ షాఅల్లాహ్.

భాగము - 8

ఇదే విధముగా హుజూరె అఖ్దస్ మరో ముఖ్యమైన ఉపదేశమేమనగా వర్తమాన ఖలీఫా ఉపదేశములను జమాఅత్ సభ్యుల ఎదుట గుర్తు చేయవలెను. దీనిని పాటించుటకు ఒక ప్రణాళిక రూపొందించబడెను. దానిని హుజూరె అఖ్దస్ ఆమోదించినారు. (WTT.8569/17.8.2013)

(పుట 15) ఈ సంవత్సరం జమాఅత్‌లో పదవిదారుల ఎన్నికల సంవత్సరముగా యుండెను.

ఎన్నికలు జరిగిన తరువాత ఇది మొదటి వార్షిక సభ. కనుక జ్ఞాపకము చేయుటకు హుజూరె అఖ్దస్ గారి ఈ ఆమోదించబడిన ప్రణాళికను ప్రవేశపెట్టుచున్నాను.

సమస్త కేంద్ర పదవిదారులు/జమాఅత్ పదవిదారులు/ ముబల్లిఘీన్లు, ముఅల్లిమీన్లు తమ కొరకు ఒక వ్యక్తిగత డైరీని రూపొందించవలెను. ఇందులో హుజూరె అఖ్దస్ ఆదేశములు, ఖుత్బాలు, ఉపన్యాసములు, బదర్ పత్రికలో ప్రచురితమగు పర్యటనల నివేదికల ముఖ్యమైన విషయములను వ్రాసుకోవలెను. హుజూరె అఖ్దస్ ఆదేవములు ఎల్లప్పుడు గుర్తుండుటకు అప్పుడప్పుడు తన డైరీని చదవవలెను.

2) జమాఅత్ పదవిదారులు, ముబల్లిఘీన్లు, ముఅల్లిమీన్లు జమాఅత్ సభ్యులతో సమావేశము ఏర్పాటు చేసినప్పుడు తమ డైరీలో వ్రాసుకున్న హుజూరె అఖ్దస్ ముఖ్యమైన ఆదేశములను జమాఅత్ సభ్యులకు తెలుపవలెను. పదే పదే వాటిని జమాఅత్ మీటింగ్/డిస్కసన్, జమాఅత్ సభ్యులతో వ్యక్తిగత భేటీల సందర్భమున గుర్తు చేయుచుండవలెను.

ఈ విధముగా వర్తమాన ఖలీఫా ఆదేశముల మేరకు జమాఅత్ పదవిదారులు పదే పదే హుజూరె అఖ్దస్ ఆదేశములను జమాఅతులలో గుర్తు చేయువారగుదురు. ఇన్ షా అల్లాహ్.

3) కేంద్ర పదవిదారులు, ఉపశాఖల పదవిదారులు కేంద్రము నుండి జమాఅతులను పర్యటించుటకు వెళ్లినప్పుడు తమ డైరీలో వ్రాసుకున్న హుజూరె అఖ్దస్ ఆదేశములను కార్యవర్గ సభ్యులతో సమావేశము జరిగినప్పుడు జమాఅత్ మీటింగ్‌లలో పదవిదారులు, జమాఅత్ సభ్యులకు

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

శ్రద్ధ కలిగించవలెను. ఆశయముల మేరకు జమాఅత్ సభ్యుల సంస్కరణ చాలా గొప్పగా చేపట్టవచ్చును.

ఇన్ షా అల్లాహ్. పదవిదారులు రాబోవు 2017 సంıılలో ఈ సంవత్సరం కంటే ఎక్కువ ఈ గుర్తు చేయు, ప్రణాళికపు పాటించుతారని గట్టి నమ్మకము గలదు. ఇన్ షా అల్లాహ్

వర్తమాన ఖలీఫాతో పూర్తిగా లబ్ధి పొందుటకు కేవలం ముబల్లిఘీన్లు లేదా జమాఅత్ పదవిదాఉలు మాత్రమే డైరీ వ్రాయడం కాదు ప్రతి అహ్మదీ ఒక డైరి పెట్టుకోవలెను. అందులో వర్తమాన ఖలీఫా ఖుత్బాలు, ఉపన్యాసములు, తరగతుల ముఖ్య విషయములను వ్రాసుకొని వాటిని పదే పదే చదువుకొంటూ తమ తాము పరిశీలించుకోవలెను. తద్వారా ఆధ్యాత్మిక ప్రగతి చెందగలరు. ఇన్ షాఅల్లాహ్.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి. తమ ఇష్టము, తమ కోరికలు, తమ ప్రణాళికలు, తమ సంకల్పములు, తమ పదములను వర్తమాన ఖలీఫా ఇష్టము, కోరికలు, ప్రణాళికలు, సంకల్పములు, ఋువయముల మేరకు చేసుకొను వ్యక్తి.

మనమందరము ప్రయత్నించి ఒక డైరిని మేన్‌టేన్ చేసినచో, పదే పదే ఆ డైరీని పదివిచనచో, తమ ఆత్మ పరిశీలన చేసుకున్నచో ఇన్ షాఅల్లాహ్ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఆదేశములను పాటించుటకు మంచి అనుగ్రహము మనకు లభించును. ఇన్‌షా అల్లాహ్.

భాగము - 9

ప్రతి రోజు ఇటువంటి డైరీని మేన్‌టేన్ చేయుటకు మన మబల్లిఘీన్లు లేదా జమాఅత్ పదవిదారులు కొంత ఆందోళన చెందవచ్చును. అందుకే ఈ ఆందోళనను దూరము చేయుటకు నేను మీ ముందు హుజూరె అఖ్దస్ నోట వెలువడిన పదములలోనే హుజూరె అఖ్దస్ గారి ఒక ప్రయిమైన ఉపదేశమును వినిపించదలచినాను. దీని ద్వారామనందరికి ప్రోత్సాహము లభించును. ఇన్ షా అల్లాహ్.

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి. "వర్తమాన ఖలీఫా ఖుత్బాలు లేదా ఏదేని ఉపన్యాసము ఏదైనను దానిలోని విషయములను వ్రాసుకొనుము. వాటిని పరిశీలించుము, వాటిని తమ జీవితముల భాగములుగా చేసుకొనుము. జమాఅత్‌నకు కూడ తెలుపుము''.

భాగము - 10

మనకు లభించుచున్న సేవ అవకాశము అల్లాహ్ తఆలా అనుగ్రహముతో వర్తమాన ఖలీఫా ప్రతినిధిగా సేవ చేయు అవకాశము లభించుచున్నట్లు మనమందరము అనగా కేంద్ర పదవిదారులు, జమాఅత్ పదవిదారులు, ముబల్లిఘీన్లు గట్టిగా గుర్తుంచుకొనుట మన కర్తవ్యము.

అందుకే దీని హక్కును చెల్లించుటకు శతవిధాలా కృషి చేయవలసిన అవసరమున్నది. దీని గురించి హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

వర్తమాన ఖలీఫా పిలుపును ముందుకు అందించువారు మీరు.

వర్తమాన ఖలీఫా స్పష్టమైన తీర్పు వెలువడించిన చోట తమ తెలివి తటలకు హద్దులు నిర్ణయించుకోవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అభిప్రాయ స్వేచ్ఛకు చాలా ప్రాముఖ్యత గలదని ప్రపంచమనును. కాని అభిప్రాయ స్వేచ్ఛ ప్రపంచ శాంతిని సర్వనాశనం చేయుచున్న చోట ఆ అభిప్రాయ స్వేచ్ఛను హద్దులు దాటనివ్వకూడదని మేమంటున్నాము.

ఈ విధముగా ధార్మిక విద్యలో కూడ వర్తమాన ఖలీఫా ద్వారా నిర్ణయములు వెటువడించిన చోట మనము మన వివేకము, ఆలోచనలకు హద్దులు నిర్ణయించవలెను.

అప్పుడే మీరు శాంతియుతంగా యుండగలరు. అప్పుడే మీకు రక్షణ లభించును. మీకు హక్కులు లభించును.

భాగము - 11

జమాఅత్‌ల నుండి పదవిదారులు ఈ సంవత్సరం మజ్లిసె శూరా (అభిప్రాయ సలహా మండలి) లో ప్రతినిధులుగా ఎన్నికైన సభ్యులు సభలో ఉపస్థితులైయున్నారు. ఈ కోణంలో అనగా శూరా పరంగా మనందరిపై పడుచున్న బాధ్యతల గురించి నేను కొన్ని విషయాలను చెప్పదలచినాను. మన బాధ్యతల గురించి హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

"Remember that Khalifathul Masih is not obliged to accept your recommendations. Having received the approval and comments from Khalifathul Masih the very first duty is to send these approvals and guidelines to all the local Jama'aths for implimentation."

మజ్లిసె శూరా 2016లో హుజూరె అఖ్దస్ ఆమోదించిన విషయములను కేంద్రము నుండి భారత దేశములోని ప్రతి జిల్లా అమీర్ గారికి, లోకల్ అమీర్ గారికి, జమాఅత్ సదర్లకు పంపబడెను. పదే పదే జ్ఞాపకం కూడ చేయించనైనది. వార్షిక సభ సందర్భమున లోకల్ జమాఅత్ బాధ్యతలను కూడ ప్రస్తావించుట అనివార్యమని నేను భావించినాను. ఎందుకనగా వర్తమాన జమాఅతులతో ఏమి ఆశించుచున్నారో ప్రతి అహ్మదీ తెలుసుకోవలసిన అవసరమున్నది. తద్వారా ఈ విషయములో సంపూర్ణ రీతిలో వర్తమాన ఖలీఫా విధేయత వహించవచ్చును.

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

"However this is not only relates to the jama'ats office bearers rather every shura member should be completely familier with this and work towards the implimentation of these approvals as their responsibility."

He even is shura member is not an office holder should still be a copy of the final decision of Khalifathul Masih on those issues that are to be implimented at the local jama'at level so that they know whether the recommendations given by the shura were approver by Khalifathul Masih as they were presented or whether Khalifathul Masih approved recommentations with ammedments and returned in these to Ameer Jama'ath national (it is Nazir A'la India) for implimentation or whether some additional guidance was given by Kalifathul Masih.

మజ్లిసె శూరా సభ్యులందరి కర్తవ్యములను తెలుపుచు హుజూరె అఖ్దస్ ఇట్లు ఉపదేశించిరి.

Although the member of the shura who is not an office bearer (not a majlis-e-Amila member) cannot play an active role in implimentation as he does not hold any athority: However it is certainly the scase that he should constantly observe whethere appropriate implimentation is being carried out as approved from grass root level to above. If there is unsatisfactory implimentation and the anticipated goals are not being properly met, then is the duty

**ఇమామ్ వాఖ్యములు**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

**దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)**

ప్రొ।। ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
**మస్రూర్ హొటల్**
**టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.**
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ਖਾਦਿਯਾਨ
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 18 APR 2019 Issue No. 16

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

of every shura member to inform the Ameer (national Ameer-Indian Nazir A'la Sb) of their observations that work is not being adequately carried out in accordance with the decisions of Khalifathul Masih. If two or three moths pass by and the lack of implimentations presists then it is the duty of every shura member to report this matter Khalifathul Masih. Huzur Aqdas.

ఖిలాఫత్, వర్తమాన కలీఫా ఆమోదమునకు గల ప్రాముఖ్యతను తెలుపుచు హుజూరె అఖ్దస్ ఇట్లు సూచించిరి.

Although the member of the shura who is not an office bearer (not a majlis-e-Amila member) cannot play an active role in implimentation as he does not hold any athority: However it is certainly the scase that he should constantly observe whethere appropriate implimentation is being carried out as approved from grass root level to above. If there is unsatisfactory implimentation and the anticipated goals are not being properly met, then is the duty of every shura member to inform the Ameer (national Ameer-Indian Nazir A'la Sb) of their observations that work is not being adequately carried out in accordance with the decisions of Khalifathul Masih. If two or three moths pass by and the lack of implimentations presists then it is the duty of every shura member to report this matter Khalifathul Masih. Huzur Aqdas.

అల్లాహ్ తఆలా మనందరికి దీనిని పాటించుటకు అనుగ్రహించుగాక! ఆమీన్.

Adopting this method will ensure the execution of the decisions in the most sutable and effective manner. Otherwise the institution of shura and ofcourse was simply seem as a joke and a mockery people will think that we merely came here for the sake of participating. Held two days of futile discussions and wasted the jama'aths and Khalifatul Masih time and money only to return home. Thus every shura member should keen in mind that they are responsible for ensuring the implimentation of the shura decesions in their respective jama'aths.

భాగము – 12

విద్యను పెంచుకొను విషయము

ఆబిద్ ఖాన్ గారిట్లు తెలిపిరి. హుజూరె అఖ్దస్ వార్షిక సభ ఇంగ్లాండ్‌నకు వెళ్లేందుకు తమ సూట్‌కేసు స్వయముగా సన్నద్ధం చేసుకుంటుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను లోపల సర్దుకొంటుండిరి. పుస్తకములను లోపల పెట్టుచు ఆబిద్ ఖాన్ గారి వైపు చూస్తూ హుజూరె అఖ్దస్ "ఈ రోజులలో నేను నా విద్యను పెంచుకుంటున్నానని' అనిరి.

చూడండి ఎంత నిరాడంబరత. ఖలీఫతుల్ మసీహ్ విద్య ఎంతో విశాలంగా యుండును. ప్రతి క్షణం అల్లాహ్ తఆలా మార్గదర్శనములో జీవితము గడుపుతారు. కాని తమ విద్యను పెంచుకొనుటకు ప్రతి రోజు సమయము కేటాయించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకమును చదువుతారు.

సామాన్య అహ్మదీయులమైన మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి ఖలీఫాల పుస్తకములు, ఎమ్.టి.ఏ. ప్రసారాలు, వెబ్ సైట్‌లోగల కార్యక్రమాల నుండి ప్రయోజనము పొందు అవసరము ఎంతైనా యున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను చదవగలరని పదే పదే హుజూర్ మనకు ఆదేశించుచున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకమును పంక్తులను సమకూర్చి సిద్ధము చేయబడిన పుస్తకము essence of islam సంపుటి ఒకటి నుండి 5 వరకు పేరుతో ముద్రించబడెను. ఇది ప్రతి గృహములో యుండవలెను. ఉర్దు రాని వారు పదే పదే దానిని చదువవలెను. తద్వారా ఆధ్యాత్మికతలో ప్రగతి చెంది అల్లాహ్ తఆలా కృపానుసారము అల్లాహ్ సామీప్యమును పొందుతారు. ఇన్ షా అల్లాహ్.

అల్లాహ్ తఆలా కృపానుసారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకము మరాహీనె అహ్మదియ్యా భాగము 1,2,3 మరియు 4 ఆంగ్లములో ప్రచురితమైనవి. అల్‌హందులిల్లాహ్.

బరాహీనె అహ్మదియ్యను పరిచయం చేయుచు హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

I remind all ahmadi muslims that being fortunate to have recognaized that Khalifa of Allah, the Mahdi they need to study the works of Promised Masiah (as) an inculcate the habbit of reading them among their children. Therein you will find the life giving spiritual water to sustain and foster your faith.

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

The jama'ath has already published English translation of over thirty books of Promised Masiah (as) and further publications continue the translation of Barahen-e-Ahmadiyya constitutes a land marke because it is widely recognized as his magnum opus which laid dowm the themes which are further elaborated in his later works." (Part I, II of Barahen-e-Ahmadiyya)

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

All of the writing of the Promised Masih (as) over flow with the evedence that establish the existence of God the miracle of the Holy Qur'an and the truthfulness of the Holy Prophet Muhammad (sas) all ahmadi muslim should make it a point to read and reflect upon the orguments presented in Barahen-e-Ahmadiyya so that our hearts minds cleaned and filled with the light of certainly.

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

Doing so will not only increase ones sprecuality but will also increase ones love for humanity. Our two fold love for our creater and his creation will then motivate us to present the message of Islam to the entire world under the banner of Promised Masiah (as).

అంగ్లములో ప్రచురించబడిన బరాహీనె అహ్మదియ్యా గురించి హుజూరె అఖ్దస్ ఇంకా ఇట్లనిరి.

May Allah the almighty bless this presentation (Barahen-e-Ahmadiyya English) and make it a source of betterment for the entire world and may it foster the relationship of mankind with its creater. Ameen." (Barahen-e-Ahmadiyya Part III)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz